



ఆంధ్రజ్యోతి

20

జనగామ



www.andhrajyothi.com | మంగళవారం 2, జనవరి 2018 | JANGAON

మత్తు దిగింది

- జిల్లావ్యాప్తంగా 27 డ్రంకెన్ డ్రైవ్ కేసులు
- యువతకు కౌన్సెలింగ్ ఇచ్చిన పోలీసులు
- జిల్లాలో తగ్గిన 'న్యూ ఇయర్' రోడ్డు ప్రమాదాలు
- పర్యవేక్షించిన డీసీపీ మల్లారెడ్డి


వివరాలు : 3లో..



స్టేషన్‌ఘన్‌పూర్ బ్రీత్ అనలైజర్‌తో పరీక్షలు నిర్వహిస్తున్న పోలీసులు



జనగామలో బ్రీత్ అనలైజర్‌తో పరీక్షలు నిర్వహిస్తున్న ఎస్సై సంతోష్‌కుమార్



పోలీస్ యంత్రాంగం నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎలాంటి అపశ్రుతులు, రోడ్డు ప్రమాదాలు జరగకుండా విస్తృత ప్రచారం నిర్వహించినప్పటికీ పలు ప్రాంతాల్లో మద్యం తాగి వాహనాలు నడిపారు. జిల్లా వ్యాప్తంగా ఆదివారం మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 27 మందిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేసి వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఇందులో స్టేషన్ ఘన్‌పూర్ సర్కిల్ పరిధిలో 18 కేసులు నమోదు కావడం గమనార్హం. అదే విధంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతున్న 13 మందిని అదుపులోకి తీసుకొని కౌన్సెలింగ్ ఇచ్చారు. కొత్త సంవత్సరం ప్రారంభం రోజున జిల్లా పోలీసులు మద్యం ప్రియుల మత్తు దించారు.

- జనగామ, ఆంధ్రజ్యోతి

మేడారం మహాజాతరకు జాతీయ హోదా దక్కేనా..?

- నేడు ఢిల్లీకి దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి
- కేంద్ర గిరిజన శాఖ మంత్రి జువల్‌ఓరాన్ని కలవనున్న మంత్రి బృందం
- ఇప్పటికే కేంద్రంపై జాతీయ హోదాపై టీఆర్‌ఎస్, బీజేపీ నేతల ఒత్తిడి
- 1996లో రాష్ట్ర పండుగగా గుర్తింపు
- హోదాపై భక్తుల్లో చిగురిస్తున్న ఆశలు

వివరాలు : 8లో..

ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు



క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న కలెక్టర్



కోలాటంలో పాల్గొన్న మునిసిపల్ చైర్‌పర్సన్ ప్రేమలతారెడ్డి

- ఆలయాల్లో పోటెత్తిన భక్తులు
- కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్న ప్రజలు
- ఆకట్టుకున్న రంగవల్లులు

వివరాలు : లోపలి పేజీల్లో..

ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

- నూతన సంవత్సర కానుకగా 24 గంటలు నిరంతర విద్యుత్
- పాలకుర్తి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు
- బాధిత కుటుంబాల పరామర్శ
- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

వివరాలు : 9లో..



పాలకుర్తిలో సీఎం ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న దయాకర్‌రావు

'సహకార' ఎన్నికలు ఇప్పట్లో లేనట్టే!

జనవరి 31తో ముగియనున్న గడువు


11

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

ఇష్యూ

ఆంధ్రజ్యోతి, భూపాలపల్లి



పదోన్నతులపై 'పండితుల' ఆశలు

చదువు చెప్పేది ఉన్నత పాఠశాలల్లో... గుర్తింపు మాత్రం ఎస్‌జీటీతో సమానం.. ఉన్నత పాఠశాలల్లో విద్యాబోధన చేస్తున్న తమకు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించాలని భాషా పండితులు చేస్తున్న డిమాండ్ కొలిక్కి రావడం లేదు. గతేడాది ఫిబ్రవరి నెలలో ప్రభుత్వం భాషా పండితుల డిమాండ్‌కు సానుకూలంగా స్పందించి జీవో నెంబర్ 17, 18ని జారీ చేసినా అమలుకు నోచుకోవడం లేదు. పైగా ఇటీవల జరిగిన తెలుగు మహాసభల్లోనూ ముఖ్యమంత్రి కేసీఆర్ వారం పదిరోజుల్లో భాషా పండితుల పదోన్నతులు క్లియర్ చేస్తామని ఇచ్చిన హామీ సైతం అటకెక్కింది. దీంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 2,500ల మందికిపైగా భాషా పండితులు నిరసన గళం విప్పుతున్నారు. వివరాల్లోకి వెళితే..

హైస్కూళ్లలో ఎస్‌జీటీలుగానే పరిమితమై..

ఉన్నత పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులను స్కూల్ అసిస్టెంట్‌లుగా సంబోధిస్తారు. అదే విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్న భాషా పండితులను మాత్రం ఎస్‌జీటీలుగానే పరిగణిస్తున్నారు. అదే ఉన్నత పాఠశాలల్లో ఆంగ్ల భాషను బోధించే ఉపాధ్యాయులను స్కూల్ అసిస్టెంట్లుగానే పరిగణిస్తున్నప్పటికీ మాతృభాష అయినన తెలుగుతోపాటు హింది, ఉర్దూ భాషా పండితులను మాత్రం ఎస్‌జీటీలుగా పరిగణించడంలో ఆంతర్యం ఏమిటనేది పండితుల ప్రశ్న. మిగిలిన సబ్జెక్టు ఉపాధ్యాయుల తరహాలోనే తాము కూడా ఉన్నత విద్యార్థులకు బోధన చేస్తున్నామని, తమను స్కూల్ అసిస్టెంట్లుగా ఎందుకు గుర్తించడం లేదని, భాషలపై ఎందుకు చిన్నచూపని వారు కొన్నాళ్లుగా ప్రశ్నిస్తున్నారు. ఉన్నత పాఠశాలల్లో పనిచేసేవారందరికీ స్కూల్ అసిస్టెంట్ హోదా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం కూడా ఉన్నత పాఠశాలల్లో కేవలం స్కూల్ అసిస్టెంట్‌లే ఉండాలనే నిబంధనను వారు ప్రస్తావిస్తున్నారు.

అదే అసలు సమస్య...

భాషా పండితుల ప్రధాన సమస్య పదోన్నతులే. డీఈడీ, బీఈడీ చేసిన ఉపాధ్యాయులకు ప్రమోషన్‌లు రావడం... భాష శిక్షణ పొందిన పండితులకు ఎలాంటి ఉన్నతీకరణ లేకపోవడంతో పండితుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రస్తుత పండిత ఉత్తర్వుల ప్రకారం ఉన్నత పాఠశాలల్లో పదోన్నతులకు ఎస్‌జీటీలు సైతం ర్హులే. అదే ప్రకారంగా తమకు కూడా పదోన్నతులు కల్పించాలని పండితులు డిమాండ్ చేస్తున్నారు. అయితే విద్యాశాఖ గతేడాది ఫిబ్రవరిలో భాషా పండితుల హోదా ఉన్నతీకరణ, పదోన్నతులపై జీవో 17, 18 జారీ చేసింది. భాషా పండితుల ఉద్యోగాలకు కేవలం భాషా పండిట్ శిక్షణ పొందిన వారే అర్హులని ప్రభుత్వం ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. అయితే ఇదే అంశంపై ఎస్‌జీటీలుగా పనిచేస్తున్న ఉపాధ్యాయులు సైతం న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. తాము ఎస్‌జీటీలుగా పనిచేస్తున్న ఎంఎ తెలుగు, హింది, ఉర్దూ చదివాం కాబట్టి తాము ఉన్నత పాఠశాలల్లో భాషా పండితులుగా పదోన్నతులకు అర్హులమేనన్నది ఎస్‌జీటీల వాదన. ప్రస్తుత పరిస్థితులను పరిగణలోకి తీసుకోకుండా.. నిబంధనలు మార్చకుండా కొత్తగా 17, 18 జీవోలు ఎలా అమలు చేస్తారని న్యాయస్థానం కూడా విద్యాశాఖ అధికారులను ప్రశ్నించినట్లు తెలుస్తోంది. దీంతోనే జీవో నెంబర్ 17, 18 అమలు నోచుకోకపోవడంతో భాషా పండితులకు పదోన్నతులకు బ్రేక్‌పడింది. అయితే ఇటీవల తెలుగు మహాసభల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ వారం పదిరోజుల్లో భాషా పండితుల సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో చిగురించిన ఆశలు నెలరోజులు కావస్తున్నా నెరవేరకపోవడంతో పండితుల్లో నిరాశ నిస్పృహలు నెలకొన్నాయి.

ఉమ్మడి వరంగల్‌లో 2500 మంది..

భాషా పండితుల పదోన్నతులకు ఆటంకాలు ఎదురవడంతో ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించేందుకు ఏకీకృత సర్వీస్‌రూల్స్‌తో ముడిపెట్టే ప్రయత్నం చేస్తుందనే వాదన ఉంది. ఇప్పటికే ప్రభుత్వ టీచర్లు, పంచాయతీ టీచర్ల మధ్య వ్యవస్థను మార్చి అందరినీ ఒకే గాడికి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తోంది. దీనికోసం రాష్ట్రపతి ఆమోదం కూడా లభించడంతో అందులో భాగంగానే భాషా పండితులను కూడా చేర్చాలని విద్యాశాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ విధానాన్ని భాషా పండితులు వ్యతిరేకిస్తున్నారు. ఏకీకృత సర్వీస్‌రూల్స్‌తో ముడిపెట్టకుండా తక్షణమే తమ సమస్యను పరిష్కరించాలని ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ డిమాండ్ చేస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా సుమారు 2,500 మందికిపైగా భాషాపండితులు పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్నారు.

పాత పెన్షన్ విధానమే కావాలి..

పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేగూరి సుభాకర్‌రెడ్డి

ఇంటర్వ్యూ



ప్రశ్న : నూతన పెన్షన్ విధానం ఎప్పుడు ప్రారంభించారు?

జవాబు: 2004 సెప్టెంబర్ 1న ఈ విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అలాగే ఈ తేదీ నుంచి విధులు నిర్వరిస్తున్న ఉద్యోగులందరికీ ఈ విధానం వర్తిస్తుంది.

ప్ర: ఈ విధానంతో నష్టాలేంటి..?

జ: సుమారు 30ఏళ్లు ఉద్యోగం చేసి పదవి విరమణ పొందిన ఉద్యోగులకు ఎంత పెన్షన్ వస్తుందనేది స్పష్టత లేదు. పైగా ఈ విధానం స్టాక్ మార్కెట్ లావాదేవీలపై ఆధారపడి ఉంటుంది. దీంతో ఉద్యోగులకు తీవ్ర నష్టం జరుగుతుంది.

ప్ర: ఈ విధానం ప్రభుత్వం ఎలా అమలు చేస్తుంది..?

జ: నూతన పెన్షన్ విధానంలో ప్రతి ఉద్యోగస్తుని వేతనం నుంచి ప్రతి నెల 10శాతం నిధిని కోత విధిస్తుంది. ఈ నిధికి ప్రభుత్వం 10శాతం కలుపుతుంది. ఈ మొత్తాన్ని షేర్ల రూపంలో ఇన్‌వెస్ట్ చేస్తుంది. మార్కెట్‌లో ఉన్న ఒడిదుడుకుల వల్ల ఉద్యోగికి భద్రత లేకుండా పోతుంది.

ప్ర: ఎలాంటి మార్పులు తీసుకురావాలి..?

జ: సీపీఎస్ విధానంతో ఉద్యోగుల జీవితాలు రోడ్డునపడే దుస్థితి దాపురించింది. పదవి విరమణ అనంతరం వచ్చే గ్రాట్యూటీ లేదు. మృతి చెందితే వచ్చేది కూడా ఏమీలేదు. దీంతో ఉద్యోగులు ఆందోళనకు గురికావాల్సి వస్తుంది. అదే 5ఏళ్లు మాత్రమే ఉండే ఎంపీ, ఎమ్మెల్యేలకు వారు మృతి చెందే వరకు పెన్షన్ వస్తుంది. వారికి ఎటువంటి ఆంక్షలు లేవు. కానీ ఉద్యోగులకు మాత్రమే ఎందుకు ఆంక్షలు విధించారు. దీనిని వెంటనే రద్దు చేయాలి. పాత పెన్షన్ విధానం మూలంగా పదవి విరమణ పొందిన ఉద్యోగికి చివరి నెల వేతనం ఎంత వస్తుందో.. అందులో సగం డబ్బు ఉద్యోగికి పెన్షన్ రూపంలో అందుతుంది. గ్రాట్యూటీ సుమారు రూ.20లక్షల వరకు వస్తుంది. ఈ విధానం గతంలో ఉండగా 2013లో పీఎఫ్‌ఆర్‌డీఏ (పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ డెవలప్‌మెంట్ అథారిటీ) యాక్టు కింద అమలులోకి తీసుకువచ్చారు.

- భూపాలపల్లి టౌన్(జయశంకర్ జిల్లా)

పరిచయం

రాథోడ్ సుదర్శన్

భూమి కొలతల విభాగం సహాయ సంచాలకుడు



పూర్తి పేరు	: రాథోడ్ సుదర్శన్
హోదా	: సహాయ సంచాలకుడు, భూమి కొలతల విభాగం
తల్లిదండ్రులు	: యశోధాబాయి, రాములు
భార్య	: సుశీల
సంతానం	: సాయిప్రతాప్
స్వస్థలం	: బాబేర గ్రామం, మండలం బోథ్, ఆదిలాబాద్ జిల్లా
విద్యాభ్యాసం	: డిప్లొమా గ్రాడ్యుయేట్
హాబీలు	: సంగీతం వినడం, కవితలు రాయడం.

ఉద్యోగ వివరాలు : 1989లో ఏపీపీఎస్సీ పరీక్షలో గ్రూప్-4గా డిప్యూటీ సర్వేయర్ ఉద్యోగం ఎంపికయ్యాడు. 2 నవంబర్ 1990న ఉట్నూరు మండల డిప్యూటీ సర్వేయర్‌గా విధులు నిర్వహించారు. 2004లో ఇంద్రవెల్లి మండలంలో సర్వేయర్‌గా పదోన్నతి పొందారు. అనంతరం నిర్మల్ ఆర్డీవో కార్యాలయం, అసిఫాబాద్ సబ్‌కలెక్టర్ కార్యాలయం, సహాయ సంచాలకులు అదిలాబాద్‌లో, భూభారతిలో నిజామాబాద్‌లో పనిచేశారు. 2016లో నిజామాబాద్ నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు వచ్చి సహాయ సంచాలకులు భూమి కొలతలు శాఖ అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు.

- మంజూర్‌నగర్(జయశంకర్ జిల్లా)

పథకం

చైల్డ్ కేర్ లీవ్ పథకం...



ప్రభుత్వ మహిళాఉద్యోగుల సౌకర్యార్థం ప్రభుత్వం చైల్డ్‌కేర్ లీవ్ పథకాన్ని ప్రవేశపెట్టింది. వీటిని ఏ సందర్భంలో వినియోగించుకోవాలనే వివరాలు ఉన్నాయి.

- మహిళా ఉద్యోగినుల సర్వీసు మొత్తంలో 90రోజుల చైల్డ్ కేర్ లీవ్ తీసుకోవచ్చునని జీవో నెంబర్ 209 తేదీ 21-11-2017 ఉత్తర్వుల ప్రకారం.
- 90రోజుల లీవ్‌ను విడతకు 15రోజులకు మించకూడదు. విడతవిడతకుమధ్య ఒకరోజు తేడాతో కూడా సెలవు వాడుకోవచ్చు.
- ఇద్దరు పిల్లల వయస్సు 18 సంవత్సరాలు నిండేవరకు ఈ సెలవులను వినియోగించుకోవచ్చు. 40శాతం ఆపై అంగవైకల్యం పిల్లలున్న పక్షంలో వారికి 22 సంవత్సరాలు నిండే వరకు వాడుకోవచ్చు.
- ఇద్దరికంటే ఎక్కువ సంతానం ఉంటే మొదటి ఇద్దరు పిల్లలకు మాత్రమే ఈసెలవులు వర్తిస్తాయి.
- పిల్లల పరీక్షలు, అనారోగ్యం, పిల్లల ఇతర అవసరాలకు(ఎలాంటి ఆధారాలు అవసరం లేదు) ముందస్తు అనుమతితో సెలవులు వాడుకోవచ్చు.
- సెలవుల కోసం ఆర్జి పెట్టుకోవడానికి చైల్డ్‌కేర్ లీవ్ దరఖాస్తు, పిల్లల జనన ధ్రువపత్రం(మొదటిసారి మాత్రమే) జత చేయాలి.

- మంజూర్‌నగర్ (జయశంకర్ జిల్లా)

(Dwaraka) https://t.me/telugudailynews

సంక్షిప్తంగా..

పట్టభద్ర రచయితల సంఘం ఆవిర్భావం



పోతన సమాధి వద్ద పరసం లోగో ఆవిష్కరణ

పాలకుర్తి, జనవరి 1: పట్టభద్ర రచయితల సంఘం(పరసం) సోమవారం ఆవిర్భవించింది. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడుగా వ్యవహరిస్తున్న జిలుకర వెంకన్న ఆధ్వర్యంలో మండలంలోని పోతన స్మారక సమాధి వద్ద ఆ సంఘం లోగోను ఆయన ఆవిష్కరించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సాహితీ పురిటిగడ్డపై పరసం ఆవిర్భవించిందని వెంకన్న తెలిపారు. ఈ నెల 7న పాలకుర్తి సుధ టెక్నో స్కూల్‌లో రాష్ట్రస్థాయి కవి సమ్మేళనం నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ రచయితల సంఘం మండల అధ్యక్షుడు జిలుకర రాజు, బజేందర్, బల్గు ఎల్లయ్య, నాగయ్య, ప్రపుల్లకుమార్ తదితరలు ఉన్నారు.

35 టెండర్ ఫారాల విక్రయం

లింగాలఘణపురం, జనవరి 1 : మండలంలోని నవాబుపేట పశువుల సంతకు చెందిన రహదారుల విక్రయ వేలం టెండర్ షెడ్యూల్ ఫారాలను సోమవారం నాటికి 35 విక్రయించినట్లు ఈవో వెంకటేశ్వర్‌రావు తెలిపారు. కాగా, ఈ నెల 3న సంత వేలం హన్మకొండలోని దేవాదాయ శాఖ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మోహన్, కాశీనాథ్, సరోజన, వసంత, రమేష్ తదిరులు ఉన్నారు.

సీఎంను కలిసిన విజయరామారావు



చిలుపూర్. జనవరి 01 : నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌ను వీఆర్వోల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు పెండ్యాల విజయరామారావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. సోమవారం హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్‌ను కలిసిన ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూప్రక్షాళన కార్యక్రమంలో భాగంగా రెండు నెలల పాటు ఆయా జిల్లాలకు చెందిన వీఆర్వోలు అవిశ్రాంతంగా శ్రమించి రికార్డులను నవీకరించేందుకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఉపేంద్రారావు, సంఘం నాయకులు ప్రేంసాగర్, కుమారస్వామి, సంపత్‌కుమార్, మల్లయ్య, సదానందం, రవీందర్, నాగేశ్వర్ రావు, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మత్తు దిగింది

- జిల్లావ్యాప్తంగా 27 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు
- యువతకు కౌన్సెలింగ్ ఇచ్చిన పోలీసులు
- జిల్లాలో తగ్గిన 'న్యూఇయర్' రోడ్డు ప్రమాదాలు
- పర్యవేక్షించిన డీసీపీ మల్లారెడ్డి

జనగామ, ఆంధ్రజ్యోతి, జనవరి 1 : జిల్లాలో 2018 నూతన సంవత్సర వేడుకలు యువత కేరింతల మధ్య ఆదివారం అర్ధరాత్రి ఘనంగా జరుపుకున్నారు. 2017 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2018కి స్వాగతం పలికే వేడుకల కోసం జిల్లా వ్యాప్తంగా యువత పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసుకోగా మద్యం ఏరులై పారింది. వేడుకల సందర్భంగా మద్యం వ్యాపారులు పలు పలు ఆఫర్లు ప్రకటించారు. పోలీసులు హెచ్చరికలు చేసినప్పటికీ వేడుకల్లో భాగంగా మద్యం షాపుల వద్ద, బహిరంగ ప్రదేశాల్లో యువకులు గుంపులుగా చేరి మద్యం సేవిస్తుండగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మద్యం సేవించి వాహనాలు నడపకుండా పకడ్బందీ చర్యలు చేపట్టిన కారణంగా ఒక్క రోడ్డు ప్రమాదం కూడా జరగలేదు. వారం రోజులుగా పోలీస్ యంత్రాంగం నూతన సంవత్సన వేడుకల సందర్భంగా ఎలాంటి అపశృతులు, రోడ్డు ప్రమాదాలు జరగకుండా విస్తృత ప్రచారం నిర్వహించినప్పటికీ పలు ప్రాంతాల్లో మద్యం సేవించి వాహనాలు నడిపారు. జిల్లా వ్యాప్తంగా మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 27 మందిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేసి వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. అదే విధంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న 13 మందిని అదుపులోకి తీసుకొని కౌన్సెలింగ్ ఇచ్చారు. జిల్లావ్యాప్తంగా 24 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదుకాగా స్టేషన్ ఘనపూర్ సర్కిల్ పరిధిలో 18 కేసులు నమోదు కాగా జనగామలో 6 నమోదయ్యాయి. రఘునాథపల్లి సర్కిల్ పరిధిలో మూడు కేసులు నమోదు చేశారు. డీసీపీ ఎం. మల్లారెడ్డి పర్యవేక్షణలో ఏసీపీలు, సీఐలు, ఎస్సైలు జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాల్లో ప్రత్యేక పికెటింగ్‌లు ఏర్పాటు చేశారు. ఆదివారం సాయంత్రం నుంచి సీఐలు, ఎస్సైలు విస్తృతంగా పర్యటిస్తూ నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని ప్రచారం చేశారు. జిల్లావ్యాప్తంగా మద్యం దుకాణాల వద్ద గొడవలు జరుగకుండా మఫ్టీలో ఉన్న పోలీసులు నిఘా వేశారు. మద్యం తాగి వాహనాలు నడప వద్దని హెచ్చరికలు జారీ చేసినప్పటికీ కొంతమంది యువకులు తాగి వాహనాలు నడిపారు. అదేవిధంగా రఘునాథపల్లిలో ధ్రువీకరణ పత్రాలు లేకుండా వాహనాలు నడుపుతుండగా 10 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రంజిత్‌రావు తెలిపారు.



స్టేషన్‌ఘన్‌పూర్ బ్రీత్ అనలైజర్‌తో పరీక్షలు నిర్వహిస్తున్న పోలీసులు



జనగామ చౌరస్తా పోలీసు సబ్ కంట్రోల్ రూమ్‌లో కేక్ కట్ చేస్తున్న డీసీపీ మల్లారెడ్డి



కలెక్టర్ శ్రీదేవసేనకు శుభాకాంక్షలు తెలుపుతున్న డీసీపీ మల్లారెడ్డి, ఏసీపీ బాపురెడ్డి



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలుపుతున్న లంబాడీ ఐక్య వేదిక నాయకులు



కలెక్టర్ నివాసంలో న్యూఇయర్ కేక్ కట్ చేస్తున్న కలెక్టర్ కుటుంబసభ్యులు



క్యాంపు కార్యాలయం వద్ద జిల్లా కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న జిల్లా అధికారులు, ఎన్‌జీవోల సంఘం నాయకులు

కొత్త జిల్లాలో మొదటి వేడుకలు...

జనగామ జిల్లా ఏర్పాటైన తర్వాత మొదటిసారిగా జరిగిన నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. వివిధ పార్టీలు, సంఘాలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఆయా కార్యాలయాల్లో నూతన సంవత్సర కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. యువత ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసుకొని ఎంజాయ్ చేశారు. అర్ధరాత్రి 12గంటలకు కేక్ కట్ చేసి 'హ్యాపీ న్యూ ఇయర్' అంటూ కేరింతలు కొడుతూ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. మద్యం దుకాణాల ముందు బారులు తీరారు. అక్కడ ఎలాంటి గొడవలు జరుగకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. బార్ అండ్ రెస్టారెంట్లను 11 గంటలకు మూయించివేశారు.

కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్, డీసీపీ

2017 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ రాత్రి 12 గంటలకు హైదరాబాద్- వరంగల్ జాతీయ రహదారిపై జిల్లా కేంద్రంలోని పోలీసు సబ్ కంట్రోల్ రూమ్‌లో డీసీపీ ఎం. మల్లారెడ్డి ఏసీపీ బాపురెడ్డితో కలిసి నూతన సంవత్సర కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డీసీపీ, ఏసీపీలు జిల్లా కలెక్టర్ శ్రీదేవసేనను క్యాంపు కార్యాలయంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్, డీసీపీలు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ శ్రీదేవసేన తన క్యాంపు కార్యాలయంలో అధికారుల సమక్షంలో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేక్ కట్ చేశారు. జిల్లా కలెక్టర్ కుటుంబసభ్యులు కూడా కేక్ కట్ చేసి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛాలందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకట్‌రెడ్డి, టీఎన్జీవోల సంఘం నాయకులు రాజయ్య, ఖాజాషరీఫ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. లంబాడీ ఐక్య వేదిక జిల్లా నాయకులు మూడ లక్ష్మణ్‌నాయక్, భూక్య వాసునాయక్, కొర్ర రాజేందర్ నాయక్ కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు, డాక్టర్ టి. రాజయ్య, మునిసిపల్ చైర్‌పర్సన్ ప్రేమలతా రెడ్డి, మార్కెట్ చైర్‌పర్సన్ బండ పద్మ జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

SINCE 1935
VARUNA PUMPS
డీలర్: శనిగరం
భాస్కర్ ప్రజాపతి
కుమ్మర
9963177229
7013148309

సదా మీ సేవలో...
ఆంధ్రజ్యోతి
అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా !
పత్రికా పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా మాకు ఫోన్ చేసి చెప్పవచ్చును.
మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా వుంటారు.
సంప్రదించగలరు :
జనగామ
Jangaon ACO - 9985425870
Jangaon - 1 SR - 9985426981
Jangaon - 2 SR - 9985428587
St. Ghanpur - SR - 9010102950

జనగామ

టీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక

గుండాల, జనవరి1: మండల కేంద్రానికి చెందిన టీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు దీటి సుబ్రమణ్యం సోమవారం కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు, ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరాడు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బబ్బూరి సుధాకర్, డీసీసీబీ డైరెక్టర్ దుంపల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు యెలిపెద్ది భాస్కర్‌రెడ్డి, సీహెచ్ రాజు, లక్ష్మినారాయణ పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న భిక్షమయ్య గౌడ్

ఇంటర్వ్యూ

వందశాతం పన్ను వసూలు



ముడికె కుమార్, ఎంపీటీసీ, బొత్తలపర్రె

ప్ర: మీ పరిధిలోని గ్రామాల్లో పన్నుల వసూలు ఎంత వరకు పూర్తి చేశారు?

జ: నేను ఎంపీటీసీగా పనిచేస్తున్న బొత్తలపర్రె, బొంతగట్టు నాగారం గ్రామాలలో 100 శాతం పన్నులు వసూలు చేసి కలెక్టర్ చేతుల మీదగా అవార్డును తీసుకున్నాము.

ప్ర: గ్రామాల్లో మరుగు దొడ్ల నిర్మాణం 100 శాతం పూర్తి చేశారా?

జ: లేదు. ఇప్పటి వరకు 98 శాతం మరుగు దొడ్లు నిర్మించాము. త్వరలో లక్ష్యం చేరుకుని ఓడీఎఫ్ గ్రామాలుగా ప్రకటిస్తాము.

ప్ర: ఇంకుడు గుంతల నిర్మాణం ఎంత వరకు పూర్తి చేశారు?

జ: ఈజీఎస్‌లో గ్రామపంచాయతీకి ఇంకుడు గుంతలు మంజూరయ్యాయి. కానీ ఇంత వరకు నిర్మించలేదు. త్వరలో పూర్తిచేస్తాం.

ప్ర: గ్రామాల్లో పారిశుధ్య నిర్వహన ఎలా ఉంది ?

జ: ప్రస్తుతం అన్ని గ్రామాల్లో పారిశుధ్య నిర్వహనకు 14వ ఆర్థిక సంఘం నిధులు వెచ్చించి మురుగు నీటి కాలువలకు మరమ్మతులు చేయించాము. ప్రస్తుతానికి ఎటువంటి ఇబ్బంది లేదు.

- తరిగొప్పుల

పారిశుధ్యంపై పట్టింపేది ?

- పేరుకుపోయిన మట్టి, పూడిక
- ఎక్కడికక్కడే నిలిచిన మురుగు నీరు
- పట్టించుకోని అధికారులు



మురుగు నీటితో నిండిపోయిన డ్రెయినేజీ, డంపింగ్ యార్డును తలపిస్తున్న చెత్త కుప్ప

తరిగొప్పుల, జనవరి 1: మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో ప్రభుత్వం సీసీ రోడ్లను నిర్మించింది. అయితే సీసీ రోడ్లను కలుపుతూ డ్రైనేజీ వ్యవస్థను నిర్మించలేదు. దీంతో సీసీ రోడ్ల మధ్య ఉన్న కాలువల్లో మట్టి, చెత్త, పూడికలు పేరుకుపోవడంతో మురుగు నీటి నిల్వలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనివల్ల గ్రామాల్లో పారిశుధ్యం క్షీణిస్తోంది. ఫలితంగా మండల ప్రజలు వ్యాదుల బారిన పడుతున్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోని కారణంగా పారిశుధ్యం అస్తవ్యస్థంగా మారి సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుమారు మూడు వేల జనాభా గల తరిగొప్పులలో కనీస సౌకర్యాలు కరువయ్యాయి. సరైన డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడంతో మురుగు నీరంతా రోడ్లపైనే నిల్వ ఉండటంతో ప్రజలు నరకయాతన పడుతున్నారు. కమ్మరిపేటలోని బేడ బుడిగ జంగాల కాలనీలో బహిరంగ మలవిసర్జనతో రహదారులు మరింత అధ్వానంగా మారాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మండలంలో పారిశుధ్యాన్ని మెరుగుపరిచి డ్రెయినేజీ సౌకర్యం కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

దోమలు సంపుతున్నయ్:

నారోజు మణెమ్మ, స్థానికురాలు

ఇంటిముందు మురుగు కాల్వలో పూడిక పేరుకు పోవడంతో మురుగునీరంతా ఇంటి ముందు చేరి నిల్వకాండంతో దోమలు విజృంభిస్తున్నాయి. రాత్రి పడుకోవాలంటే చాలా ఇబ్బందిగా ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే మురుగునీటి కాల్వకు మరమ్మతులు చేయించాలి.

చీరెల పంపిణీ

జనగామ, ఆంధ్రజ్యోతి, జనవరి1: నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని సోమవారం జనగామ మండలం శామీర్‌పేట గ్రామంలో రైతు సంఘం ఆధ్వర్యంలో 50 మంది మహిళలకు చీరెలు పంపిణీ చేశారు. గ్రామంలోని చర్చిలలో జరిగిన కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకుడు సాదం జంపన్న మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అందరూ సంతోషంతో ఉండాలని కోరారు. కార్యక్రమంలో తాండ్ర ఆనందం, కుమార్, ఫాస్టర్లు కరుణాకర్, దేవసహాయం, లలిసిస్టర్, సదానంద్, శాంసన్, తాండ్రబాబు, ఉప్పలయ్య, భీమయ్య, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ

తరిగొప్పుల: మండల కేంద్రంలోని అన్నా ఉన్నహ అనాథ వృద్ధాశ్రమం, అంకుషాపూర్‌లోని చర్చిలలో నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని కేఎం జాన్ ఆధ్వర్యంలో సోమవారం కేక్ కట్ చేసి అనాథ వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనవంతుగా ఈ సహాయంగా చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి

గుండాల, జనవరి1: మండలంలోని పెద్దపడిశాల గ్రామానికి చెందిన గైగుళ్ల లింగయ్యకు చెందిన పాడి గేదె సోమవారం విద్యుదాఘాతంతో వ్యవసా య బావి వద్ద మృతి చెందింది. పాడి గేదె విలువ రూ.60 వేలు ఉంటుందని పేద కుటుంబానికి చెందిన తనకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని ఆయన కోరారు.



మృతి చెందిన పాడి గేదె

'జాతర అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి'



ఏడు పోచమ్మల దేవస్థానం ఎదుట మొక్కుల చెల్లిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

తరిగొప్పుల: మండలంలోని బొంతగట్టునాగారం, బొత్తలపర్రే గ్రామాల శివారు ఏడు పోచమ్మల గడ్డకు వెలసిన శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర అభివృద్ధికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిధులు అంచనా వేశారు. ఉత్సవ కమిటీ చైర్మన్ కేశిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జాతర అభివృద్ధి కోసం నిధుల మంజూరికై శనివారం స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డిని సంప్రదించగా స్పందించిన ఎమ్మెల్యే వెంటనే నిధుల అంచనా బాధ్యతలు ఉత్సవ కమిటీకి అప్పగించారు. దీంతో సోమవారం దేవస్థానం ఆవరణలో చైర్మన్ ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన ఉత్సవ కమిటీ ప్రత్యేక సమావేశం నిర్వహించి జాతర అభివృద్ధికై సుమారు రూ. 20 లక్షలు నిధులు అవసరమని అంచనా వేసి ఎమ్మెల్యేకు నివేదిక అందిస్తున్నట్లు వారు తెలిపారు. అనంతరం ఏడు పోచమ్మల దేవస్థానంలో అమ్మవార్లకు మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్ మోతీలాల్ రెండు గ్రామాల సర్పంచ్‌లు నాం బాలయ్య, ముడికె సంపత్, రైతు సమన్వ సమితి మండల కన్వీనర్ భూక్య జుంలాల్ నాయక్, ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి భూక్య బాలు, సహాయ కార్యదర్శి పొగాలకుల ఎల్లగౌడ్, నాం శ్రీను, బాపురాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర ఆరంభ వేడుకలు



బచ్చన్నపేటలో కేక్ కట్ చేస్తున్న ఎస్సై



కొడకండ్లలోని ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

బచ్చన్నపేట, జనవరి 1: 2018 నూతన సంవత్సర ఆరంభ వేడుకలు సోమవారం మండల కేంద్రమైన బచ్చన్నపేటతో పాటు గ్రామాలలో ఘనంగా జరిగాయి. ఆదివారం అర్ధరాత్రి వరకు స్వచ్ఛంద సంస్థలు, యువకులు పలు కార్యక్రమాలు నిర్వహించి, కొత్త సంవత్సరంలోకి ప్రవేశించగానే బాణాసంచా కాలుస్తూ, మిఠాయిలు పంచి పెడుతూ హంగామా చేశారు. బచ్చన్నపేటలో ఎస్సై మోదుగు భరత్ కుమార్ కేక్ కట్ చేసి సిబ్బందికి అందజేశారు. ఆయా కార్యాలయాలు, షాపుల వద్ద యజమానులు కేక్‌లు కట్ చేసి పంచి పెట్టారు. చెదురు మదురు సంఘటనలు మినహా మొత్తానికి నూతన సంవత్సర వేడుకలు మండలంలో ప్రశాంతంగా ముగిశాయి.

నర్మెటలో..

నర్మెట, జనవరి01: నూతన సంవత్సర వేడుకలను మండల ప్రజలు ఆనందోత్సహాలతో ఘనంగా జరుపుకున్నారు. 2017 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ రాత్రి పన్నెండు గంటల వరకు మెళకువతో ఉండి 2018 నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేక్‌లు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నర్మెట ఎస్సై గోవర్ధన్ చౌరస్తాలో కేక్ కట్ చేసి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

అన్ని గ్రామాలలోని ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. నూతన సంవత్సరంలో తమ కుటుంబాలు సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకుంటూ ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు.

లింగాల ఘణపురంలో..

లింగాలఘణపురం, జనవరి 1 : మండల వ్యాప్తంగా 2018 నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం అర్ధరాత్రి నుండే వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా యువకులు ప్రత్యేకంగా తయారు చేసిన కేకులను కట్‌చేసి 2017కు వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరం 2018ని ఘనంగా స్వాగతించారు. కాగా, సోమవారం ఉదయం యువతులు ఇళ్ల ముందు రంగు రంగుల ముగ్గులు వేసి వాకిళ్లను అందంగా అలంకరించారు.

'ఉద్యోగ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి'

గుండాల, జనవరి1: రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని నూనెగూడెం గ్రామంలో సోమవారం జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యమ కాలంలో ఎన్నికల ముందు నీళ్లు, నిధులు, నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తామని తెలిపిన కేసీఆర్ ఇప్పుడు కులానికో భవనం పేరుతో ప్రజలను భ్రమలో ముంచుతున్నారని అన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, మండల కార్యదర్శి మద్దెపురం రాజు, పి. సత్యనారాయణ, శంకర్, ఎల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కనకారెడ్డి

(Dwaraka) https://t.me/telugudailynews

ఆంధ్రజ్యోతి 5
స్టేషన్ ఘన్‌పూర్
లింగాలఘణపురం - జఫర్‌గడ్ - స్టేషన్ ఘన్‌పూర్ - చిల్పూర్ కొడకండ్ల - పాలకుర్తి
జనగామ • మంగళవారం 2 జనవరి 2018
www.andhrajyothy.com

ఎమ్మెల్యేను కలిసిన ప్రజాప్రతినిధులు



చిలుపూర్. జనవరి 01 : మండలంలోని సర్పంచ్, ఎంపీటీసీలు టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రంజిత్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే రాజయ్యను కలిసి తమ పదవీకాలం ముగుస్తున్నందున జీపీల అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని కోరినట్లు తెలిపారు. తాళ్ళపల్లి సమ్మయ్య, భూక్య సుధాకర్‌నాయక్, బత్తుల వినోద సూర్యనారాయణ, జనగాం యాదగిరి, దామోదర్, పాగాల సంపత్‌రెడ్డి, రమేష్, సంపత్‌కుమార్, లింగారెడ్డి, గడ్డమీది వెంకటస్వామి, ఎడ్ల నీలశ్రీనివాస్, మల్లయ్య పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

23 లక్షల మొక్కల పెంపకమే లక్ష్యం



రావుల కొండల్‌రెడ్డి, ఫారెస్ట్ రేంజర్

ప్ర: మీపరిధిలో ఎన్ని మండలాలున్నాయి?

జ: ఆరు మండలాలు అందులో స్టేషన్‌ఘన్‌పూర్, చిలుపూర్, జఫర్‌గడ్, రఘునాథపల్లి, పాలకుర్తి, కొడకండ్ల.

ప్ర: అడవుల సంరక్షణ కోసం చేపడుతున్న కార్యక్రమాలు ఏమిటీ?

జ: వచ్చే ఏడాది విరివిగా మొక్కలు నాటేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసి నర్సరీల్లో మొక్కల పెంపకానికి శ్రీకారం చుట్టాం.

ప్ర: టార్గెట్ ఎన్ని మొక్కలు? ఏరకాలు పెంచనున్నారు?

జ: రేంజర్ పరిధిలో 23లక్షల మొక్కల పెంపకం టార్గెట్. ఇందులో 17 లక్షల టేకు మొక్కలు మిగిలి వాటిలో నీడ నిచ్చేవి, పండ్లు, పూల మొక్కలు ఉన్నాయి.

ప్ర: ఈప్రాంతంలో హైనా, చిరుతలు లేగదూడలు, దుడ్డెలపై దాడులు చేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వాటిని అరికట్టేందుకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు?

జ: చిరుతలు మన ప్రాంతంలో లేవు. హైనాలు దాడిచేసి సంఘటనల్లో పలువురు రైతులు నష్టం జరిగింది. ఇందులో ఒక్కరిద్దరికి అటవీశాఖ నుంచి నష్టపరిహారం ఇప్పించాం.

-స్టేషన్‌ఘన్‌పూర్

అధ్వానంగా 'కొడకండ్ల' బస్టాండ్

కనీస వసతులు కరువు.. ఇబ్బందుల్లో ప్రయాణికులు



శిథిలావస్థకు చేరుకున్న బస్టాండ్

కొడకండ్ల, జనవరి 1 : ప్రయాణీకుల సౌకర్యార్థం రాష్ట్రప్రభుత్వం 1984లో మండలకేంద్రంలో బస్టాండ్ నిర్మించింది. మంచినీటివసతి, మరుగుదొడ్లను ఏర్పాటు చేయటంతోపాటు కంట్రోలర్, స్వీపర్, నైట్‌వాచ్‌మన్, పారిశుధ్య సిబ్బందిని నియమించారు. బస్టాండ్ ఆవరణ, పరిసరాలు, మరుగుదొడ్లు ఎప్పుడూ పరిశుభ్రంగా ఉండేవి. బస్టాండు నిర్వాహణ సక్రమంగా నిర్వహించడంతో ప్రయాణీకులకు సౌకర్యంగా ఉండేది. వివిధ డిపోల బస్సులు నైట్‌హాల్ట్ చేయటంతో ఉదయాన్నే హైదరాబాద్, వరంగల్, సూర్యాపేట, నల్గొండలాంటి ప్రాంతాలకు వెళ్లడానికి సౌకర్యంగా ఉండేది.

ప్రస్తుతం కొన్ని సంవత్సరాలుగా కంట్రోలర్‌తో సహా సిబ్బంది ఎవరూ లేక బస్టాండు బాగోగులు చూసేవారులేక, సరైన నిర్వాహణ లేకపోవటంతో బస్టాండు పరిస్థితి అధ్వాన్నంగా మారింది. ప్రాంగణమంత అపరిశుభ్రంగా తయారయ్యింది. కనీస వసతులు లేక మహిళలు, విద్యార్థినులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. ఎవరూ పట్టించుకోక పోవటంతో పిచ్చిచెట్లు పెరిగాయి. ప్రహరీ నిర్మించకపోవటంతో పందులు, కుక్కలు, పాములకు నిలయమైంది, విద్యుత్ సౌకర్యం లేక రాత్రిపూట మందుబాబులకు అడ్డాగా మారింది. దీంతో ప్రయాణీకులు రాత్రిపూట రావాలంటే భయపడుతున్నారు. ఇప్పటికైనా ఆర్‌టీసీ ఉన్నతాధికారులు స్పందించి బస్టాండ్‌లో సౌకర్యాలు కల్పించి వినియోగంలోకి తేవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

సౌకర్యాలు కల్పించాలి

- మామిడి మల్లయ్య కొడకండ్ల



తెలంగాణా వచ్చినా కొడకండ్ల బస్టాండ్‌లో కనీస సౌకర్యాలు కూడా కరువయ్యాయి. ప్రయాణీకులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. బస్టాం డ్ కట్టినప్పుడు వేసిన రంగులే తప్పా మళ్ళీ ఇప్పటివరకు వేయక పోవటంతో పాడుబడ్డట్టు కనబడుతోంది. ఇప్పటికైనా కనీససౌకర్యాలు కల్పించాలి.

మరుగుదొడ్లు నిర్మించాలి

-రాగ్యానాయక్, హక్యాతండా

ఇంటింటా మరుగుదొడ్డి కట్టుకోవాలని ప్రభుత్వం అవగాహన సదస్సులు నిర్వహిస్తోంది కానీ బస్టాండ్‌లో మాత్రం నిర్మించడంలేదు. ఆర్‌టీసీకి చార్జీలు పెంచడంమీద ఉన్న శ్రద్దలో కొంతైనా ప్రయాణీకుల బాగోగులపై పెడితే బాగుంటుంది. ఇప్పటికైనా బస్టాండ్ చుట్టూ ప్రహరీ నిర్మించి మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం కల్పించాలి.

ఏఐఎస్ఎఫ్ సమావేశాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ



జాతీయ సమావేశాల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

జనగామ కల్చరల్, జనవరి1: దేశవ్యాప్తంగా విద్యారంగం సమస్యలపై చర్చించేందుకు ఈ నెల 6, 7 తేదీలలో వరంగల్ కాకతీయ విశ్వవిద్యాలయంలో జరిగే ఏఐఎస్ఎఫ్ జాతీయ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని ఆసంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎమ్డీ. దస్తగిరి కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద సమావేశాల వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్డీ. షబ్బీర్, షఫి, దేవేందర్, రంజిత్, అఫ్రోజ్, మహేందర్, ఫజల్, గౌస్, రెహమాన్, మనోజ్, షకిల్ పాల్గొన్నారు.

శివునిపల్లిలో లీకైన మిషన్ భగీరథ పైప్‌లైన్

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్, జనవరి1: స్థానిక శివునిపల్లి పట్టణం ఆర్వోబీ సమీపంలోని ఎస్సీ కాలనీ వద్ద సోమవారం రాత్రి మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకైంది. నీరు వేగంతో ఆర్వోబీపైకి ఎగజిమ్మింది. గంట పాటు నీరు లీకై పారడంతో ఆ ప్రాంతం అంతా జలమయం అయింది. దీంతో ఆర్వోబీ అప్రోచ్ రోడ్డులో రాకపోకలకు కొద్దిసేపు అంతరాయం ఏర్పడింది.

నేడు, రేపు రెండో విడత గ్రామ సభలు

ఆర్డీవో ఎల్.రమేష్

స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి 1: రెండో విడత భూప్రక్షాళన గ్రామ సభలు డివిజన్‌లోని అన్ని గ్రామాల్లో మంగళవారం, బుధవారం నిర్వహించనున్నట్లు ఆర్డీవో లోనేవార్ రమేష్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో భూ ప్రక్షాళన చేసేందుకు నాలుగు టీములుగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

మండలంలో మంగళవారం కొత్తపల్లి, తాటికొండ, విశ్వనాథపూర్, తానేధార్‌పల్లి, రాఘవాపూర్, శివునిపల్లి, సముద్రాల, నమిలిగొండ. 3న మీదికొండ, చాగల్, ఇప్పగూడెం, పాంనూర్, స్టేషన్‌ఘన్‌పూర్.

చిలుపూర్‌లో..

2న చిలుపూర్, నష్కల్, చిన్నపెండ్యాల, వెంకటాద్రిపేట, రాజవరం, మల్కాపూర్, 3న పల్లగుట్ట, క్రిష్ణాజిగూడెం, శ్రీపతిపల్లి, కొండాపూర్, లింగంపల్లి, ఫత్తేపూర్.

పాలకుర్తిలో..

2న కోతులబాద, ఈరవెన్ను, తిరుమలగిరి, అయ్యంగారిపల్లి, లక్ష్మినారాయణపురం, తొర్రూరు, షాతాపురం, దర్దెపల్లి, మైలారం, తీగారం, వల్మిడీ, ముత్తారం, గూడూరు, బొమ్మెర, పాలకుర్తి, కొండాపురం. 3న మల్లంపల్లి, వావిలాల, మంచ్చుప్పుల, చెన్నూర్, విస్నూర్.

కొడకండ్లలో..

2న నర్సింగాపూర్, పాకాల, రంగాపూర్, రేగుల, 3న కొడకండ్ల, లక్ష్మక్కపల్లి, ఏడునూతుల, రామవరం, మొండ్రాయి.

జఫర్‌గడ్‌లో..

2న ఓబులాపురం, కొనాయిచలం, షాపల్లి, తిమ్మాపూర్. తీగారం, తమ్మడపల్లి(జి), జఫర్‌గడ్, సాగరం. 3న రఘునాథపల్లి, అలియాబాద్, తిమ్మంపేట, తమ్మడపల్లి(ఐ), తిడుగు, కూనూర్, ఉప్పుగల్లు, సూరారం గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఆర్డీవో తెలిపారు.

మెకానిక్ సంఘం

మండల అధ్యక్షుడిగా కోటిరెడ్డి

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్, జనవరి 1: మండల మణికంఠ కరెంట్ మోటార్ మెకానిక్‌ల సంఘం మండల కమిటీని సోమవారం పట్టణకేంద్రంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రక్కిరెడ్డి కోటిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఉమ్మగోని శంకర్, కోశాధికారిగా ఎలబోయిన నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా ఏపీ రాజు, కార్యదర్శిగా ఎస్.రాజు, నాగేశ్, కుమార్ ఎన్నికయ్యారు.

గ్రాడ్యుయేట్ సంఘం

జిల్లా అధ్యక్షుడిగా రాజు



జఫర్‌గడ్, జనవరి 1 : మండలంలోని ఉప్పుగల్లు గ్రామానికి చెందిన గడ్డం రాజును తెలంగాణ గ్రాడ్యుయేషన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా నియమించినట్లు ఆసంఘం రాష్ట్ర అధ్యక్షుడు మర్రి యాదవరెడ్డి సోమవారం ఉత్తర్వులు జారిచేశారు.

రాష్ట్ర పరిపాలన కమిటీ

జిల్లా కన్వీనర్‌గా లింగస్వామి



జఫర్‌గడ్, జనవరి 1 : మండల కేంద్రానికి చెందిన గడ్డం లింగస్వామిని రాష్ట్ర పరిపాలన కమిటీ జిల్లా కన్వీనర్‌గా నియమించినట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు కె.వి.ఎల్.ఎన్‌రెడ్డి సోమవారం ప్రకటించారు. ఈసందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

అంబరాన్నంటిన నూతన సంవత్సరం సంబరాలు

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్, జనవరి 1: పట్టణ కేంద్రంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం అర్ధరాత్రి నుంచే వేడుకలు నిర్వహించారు. పలు చోట్ల కేకులు కట్ చేశారు. ఉదయం కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతు ఇళ్ల ముందు మహిళలు రంగవల్లులు తీర్చిదిద్దారు. బంధు, మిత్రులకు శుభాకాంక్షల సందేశాలుపంపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సీఐ ఆర్.నరేందర్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

టీడీపీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆపార్టీ మండల అధ్యక్షుడు చింత భరత్, జిల్లా కార్యదర్శి బైరపాక ప్రభాకర్, కె.రమేశ్,మోహన్‌నాయక్, సింగపురంరవి, రాజు, బాలస్వామి, ఎల్లేష్, వెంకటయ్య, బి.రవి, ఎస్.విజయ్ పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌లో..

స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి 1: నూతన సంవత్సర వేడుకలు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సీఐ రావుల నరేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.చిన కార్యక్రమంలో చిలుపూర్ ఎస్సై కరుణాకర్, స్థానిక ఎస్సై రవి, ఏఎస్సైలాలు సిబ్బంది పాల్గొన్నారు. ఎస్‌బీఐలో జరిగిన వేడుకలో బ్రాంచిమేనేజర్ పి.అశోక్‌కుమార్, ఫీల్డ్‌ఆఫీసర్ కె.రమేష్, సంధ్యరాణి, సురేష్, హర్షవర్ధన్, విజయ్, చైతన్య, రాజేష్, రమ్య, బాలరాజు, బుచ్చయ్య పాల్గొన్నారు.

జఫర్‌గడ్‌లో..

జఫర్‌గడ్, జనవరి 1 : నూతన సంవత్సరం సందర్భంగా మండలంలోని టీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు సోమవారం ఎమ్మెల్యే తాటికొండరాజయ్యను ఎంపీపీ జి.స్వరూప, ఎంపీటీసీలు ఎం.భారతమ్మ, జి.మణెమ్మ, జి.అయోధ్య, కె.శంకర్, కె.కనకయ్య, ఎ.వెంకటస్వామి, జయపాల్‌రెడ్డి, మంచాల ఎల్లయ్య, పెద్దిరెడ్డి, బి.స్వామినాయక్, పాల్గొన్నారు.

స్థానిక పోలీస్ స్టేషన్‌లో సోమవారం కేక్ కట్‌చేసి వేడుకలు జరుపుకున్నారు.



ఉపముఖ్యమంత్రి శ్రీహరికి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

ఉపముఖ్యమంత్రికి శుభాకాంక్షలు ..

ఉపముఖ్యంత్రి కడియంశ్రీహరికి రాజేష్‌నాయక్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని టీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు సోమవారం హైదరాబాద్‌లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

కొడకండ్లలో..

కొడకండ్ల జనవరి 1: నూతన సంవత్సర వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. సోమవారం ఉదయాన్నే శివాలయాలు, వైష్ణవాలయాల్లో ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో రాపోలు సుస్మిత, హైమ, పొన్నం నవ్య, బొల్లి కృష్ణ, మసురం మనోహర్, ప్రత్యూష, కళ్యాణి, అంబదాసు, గౌరి మమత, ఏ. మమత, శ్రావణి పాల్గొన్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews

రేపు చల్లగరిగలో స్పీకర్ ప్రగతినిద్ర

చిట్యాల, జనవరి 1: మండలంలోని చల్లగరిగ గ్రామంలో బుధవారం స్పీకర్ సిరికొండ మధుసూదనా చారి ప్రగతినిద్ర కార్యక్రమాన్ని చేపడుతారని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుంభం రవీందర్‌రెడ్డి తెలిపారు.

సోమవారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ బుధవారం ఉదయం మండలంలోని నైన్‌పాక సర్వతోభద్ర ఆలయానికి వెళ్లి, అక్కడినుంచి మండల కేంద్రంలోని చింతల్లపల్లిలోని శ్రీశ్రీశ్రీపెద్దమ్మతల్లి ఆలయాన్ని దర్శించుకొని, సివిల్ ఆసుపత్రి, గోదాంలను పరిశీలించి, తిర్మలాపూర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన లైటింగ్ వ్యవస్థను ప్రారంభిస్తారన్నారు. అనంతరం పలు అభివృద్ధి పనులపై సమీక్ష జరిపిన చల్లగరిగ గ్రామంలో యాదవ సంఘం కమ్యునిటీహాల్‌లో ప్రగతి నిద్ర చేస్తాడని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుల్లూరి సతీష్, ఆరెపెల్లి మల్లయ్య, పిట్టల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



WANTED

★ హన్మకొండ, వరంగల్ సిటిలలో పనిచేయుటకు రిసెప్షనిస్ట్స్ & సిస్టమ్ ఆపరేటర్స్ కావలెను. జీతం : 9000 – 12000, సంప్ర : 7097364231

AJW-440192

WANTED

★ ఉదయం సాయంత్రం మీ తీరిక సమయంలో మా సంస్థ యందు Door to Door Marketing చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. వయస్సు : 18 సం॥పైన, జీతం : 5,000/– పై, హన్మకొండ, సంప్ర॥ 9966737172, 9490257525

AJW-960

WANTED

★ ప్రముఖ ఫైనాన్స్ కంపెనీలలో మరియు బ్యాంకు అనుబంధ సంస్థలలో పని చేయుటకు అకౌంటెంట్స్, ఆఫీస్‌వర్కర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ అర్జంటుగా కావలెను. రూం + భోజనం ఫ్రీ. వెహికల్ అలవెన్స్ కలదు. సం॥ సెల్: 81791 47174, 88869 84931

AJY_438657

WANTED

★ ఇంటిలో మరియు పాఠశాలలో పనిచేయుటకు విడిగా గాని లేదా భార్యాభర్తలు జంటగాని కావలెను. ఒకరికి రూ.5000/– మరియు వసతి విద్య ఇవ్వబడును. సంప్ర : 9885552497, 8886061234

AJW-445514

WANTED

★ చిట్‌ఫండ్‌లో పనిచేయుటకు మండలాలవారిగా మేనేజర్స్ కావలెను. సంప్రదించండి సెల్ : 8317513364

AJW-11571

WANTED TEACHERS

★ Little Minds E/M School, Chilkodu, Dornakal (Mdl) Mahabubabad (Dist) Qly : Any Degree, Classes Pre-Primary, Primary, Sub : All Subjects. Cont : 9652812380, 8008701213, 6281678236

AJW-439784

సెక్యూరిటీ గార్డ్స్ & హౌస్‌కీపర్స్ కావలెను

★ KLS సెక్యూరిటీ సర్వీసెస్ హన్మకొండ, వరంగల్, కాజీపేట, పర్కాల్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & హౌస్‌కీపర్స్, ANM, GNM, లేడి రిసెప్షనిస్ట్ కావలెను. సంప్ర : 9603713936, 9494277862, 9949007023

AJW-440185

WANTED

★ అక్షర చిట్ ఫండ్స్ Pvt. Ltd. భూపాలపల్లి బ్రాంచ్ నందు Asst Business Managers and Marketing Executives కావలెను. Interview Date : 04-01-2018 ఉదయం : 10–00 గం.లకు. సంప్ర : Branch Manager, Cell : 8008801128

AJW-445570

మార్కెటింగ్ & సేల్స్

★ JSR గ్రూప్ సన్‌సిటి యాదగిరి గుట్ట వరంగల్ నుండి Hyd నేషనల్ హైవేలో రియల్ ఎస్టేట్ మార్కెటింగ్‌కు టీమ్ లీడర్స్ స్త్రీ / పు 25 సం॥ పై బడిన వారు కావలెను. జీతం + కమీషన్ + ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. సంప్ర : 9989423087

AJW-440193

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే. అదనపు లైనుకు రూ. 45/-

గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ : నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్.రావు. Cont : 9849145043, 9866584455.

AJW-440012

SKIN & SEX SPECIALIST

★ అన్ని రకాల సెక్స్ సమస్యలు మరియు చర్మ వ్యాధులకు సంప్ర॥ డా॥ ఎల్. కృపాదానం, MD, DVL, DA, FCSEPI, FACS (USA), S.R. కాలేజ్ ప్రక్కన, కాకాజీ కాలనీ, హన్మకొండ. సెల్ : 9394337099

AJW-439820

SSV అసోసియేట్స్

★ హౌసింగ్ లోన్స్, బిజినెస్‌లోన్స్, పర్సనల్ లోన్స్, మార్టుగేజ్ లోన్స్, IT రిటర్న్స్, ల్యాండ్ రిజిస్ట్రేషన్స్ అన్ని విధములైన లోన్స్ ఇప్పించబడును. సెల్: 6281138972, 9959135138, 8555901275.

AJW-6332

బాలాజీ ఫైనాన్స్

★ గోల్డ్ లోన్స్, పర్సనల్ లోన్స్, హౌసింగ్ లోన్స్, బిజినెస్ లోన్స్, IT రిటర్న్స్, G.S.T. లైసెన్స్, పాన్ కార్డ్ చేయబడును. బాలాజి ఫైనాన్స్, వరంగల్. సెల్ : 7993284608, 8522825358

AJW-440139

GOLD FINANCE

☞ Govt. Regd. 100% Genuine బంగారం బ్యాంకులలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. స్పాట్ క్యాష్ సెల్ : 96520 89999

AJB-442093

GOLD FINANCE

☞ సంప్ర॥ సెల్ : 99515 29962 బంగారం బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. స్పాట్ క్యాష్

AJB-442405

GOLD FINANCE

☞ బంగారం బ్యాంకులలో, ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. సెల్ : 95739 44799

AJB-442471

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.** పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్

PLOT FOR SALE

★ గ్రేటర్ Wgl మున్సిపాల్ పరిధిలో KUDA అప్రువల్ లే అవుట్ ప్లాట్లు కలవు. మడికొండ రింగ్ రోడ్ ఆనుకొని అన్ని అభివృద్ధిలతో రెసిడెన్షియల్ ప్లాట్ & బ్యాంక్ సౌకర్యం కలదు. సంప్ర : K.M. Reddy, Cell : 8897731314

AJW-11579

HOUSE FOR SALE

★ బీమారం బస్ స్టాఫ్ దగ్గర ఆనంద్ నగర్ కాలని - I, మేన్ రోడ్ దగ్గర కొత్తగా నిర్మించిన (G+2) భవనం అమ్మకానికి కలదు. (నో బ్రోకర్స్). సంప్ర : 9849386178, 8309746379.

AJW-440134

PLOT FOR SALE

★ గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటి పరిధి KUDA అప్రూవ్డ్ లే అవుట్ మడికొండ NH168 రింగ్ రోడ్డును ఆనుకొని DPS, HPS, IT పార్క్‌కు అతి సమీపంలో అన్ని హంగులతో అభివృద్ధి చెందిన రెసిడెన్షియల్ ప్లాట్లు అమ్మకం, బ్యాంక్ లోన్, Someshwar. Cont : 8106542314

AJW-445517

DIRECT FINAL YEAR

★ Exams In Next Month 10th, ఇంటర్, డిగ్రీ, పి.జి, డిప్లొమా, B.Tech, M.Tech, MBA, MCA, M.Phil, Ph.D పూర్తి వివరాలకు సంప్ర : DSR Distancts College, Cell : 9346634381

AJW-11577

ఉచిత కంప్యూటర్, టైలరింగ్ శిక్షణ

★ PGDCA, టైలరింగ్ మరియు కటింగ్ నేర్పబడును. వివరాలకు UCIT Computer Education, Kishanpura, Hanamkonda, Cell : 9966343485. Wesley Public School, Kazipet. Cell : 9849944406

AJW-2803

DISTANCE EDUCATION

★ Acharya Nagarjuna University Center for Distance Education B.A, B.Com, B.Sc, M.A, M.Com., M.Sc, MCA, MBA, JMC, IT, BLISc, M.LISc, M.S.W. Cell: 9030577221, 9392919190

KAK - 17-18/16

ప్రకటనల కొరకు సంప్రదించండి

హన్మకొండ
9985400013
9985406217

వరంగల్
9985406505
9985406150

జనగామ
9985406775

మహబూబాబాద్
9985408211

భూపాలపల్లి
9985401232

తొర్రూర్
9985408003

పరకాల
9985411677

నర్సంపేట
9985418040

4న రామప్ప భూములకు కౌలువేలం

వెంకటాపురం(రామప్ప),జనవరి 1: మండలంలోని పాలంపేటలో ఉన్న రామప్ప దేవాలయానికి చెందిన భూములకు ఈనెల 4న కౌలువేలం పాటలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో చిందం శ్రీనివాస్, చైర్మన్ పోతుగం టి సదాశివరెడ్డి సోమవారం తెలిపారు. రామాంజాపురం-లక్ష్మీదేవిపేట గ్రామాల మధ్య ఉన్న 11ఎకరాల 15గుంటల భూమికి రూ.45వేల ధరావత్ సొమ్ము, పాలంపేట గార్లగడ్డలోని 3.11ఎకరాల భూమికి డిపాజిట్ సొమ్ము చెల్లించి వేలంపాటల్లో పాల్గొనాలని వారు తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో ఉదయం 11గంటలకు నిర్వహించే వేలంపాటల్లో ఆసక్తి గల రైతులు పాల్గొనాలని పేర్కొన్నారు. రబీ సాగు కోసం మాత్రమే ఈ వేలం పాటలు నిర్వహించడం జరుగుతుందని సూచించారు.

మార్కెట్ ధరలు

క్వింటాకు	కనిష్ట రూ.	గరిష్ట రూ.
బియ్యం		
దొడ్డురకం	1900	2500
విజయమసూరి	4000	4300
పత్తి		
పత్తి (వ్యాపారస్తులు)	4800	5030
కంది పప్పు (క్వింటాల్‌కు)	4900	6000
పెసరపప్పు	5800	6800
మైసూర్ పప్పు	4900	5500
శనిగపప్పు	6000	7300
చక్కెర	1920	2100
ఉల్లగడ్డలు	800	900
నూనెలు కిలో రూ.		
పల్లినూనె	95	100
పామోలిన్	58	60
కాటన్‌సీడ్	59	60
రైస్‌బ్రాన్	75	77
నువ్వుల నూనె	110	115
కొబ్బరినూనె	160	165

❖సినిమాలు❖

వరంగల్ అర్బన్ జిల్లా

వరంగల్

దేవి: ఒక్క క్షణం
ఎస్-2 సినిమాస్: ఒక్క క్షణం, హాలో, ఎంసీఏ, టైగర్ జిందా హై, ప్రోజెక్టు జడ్, 2 కంట్రీస్
వెంకట్రామ: ప్రోజెక్టు జడ్
రాధిక: ఎంసీఏ
రామ్: జవాన్
లక్ష్మణ్: 2 కంట్రీస్
జెమిని స్రీన్-1: హాలో
జెమిని స్రీన్-2: టైగర్ జిందా హై

హన్మకొండ

అమృత : ఒక్క క్షణం
అశోక : ఎంసీఏ
శ్రీ విజయ : హాలో
శ్రీదేవి మాల్: ఎంసీఏ, ప్రోజెక్టు జడ్
శ్రీదేవి మాల్: హాలో, ఒక్క క్షణం, 2 కంట్రీస్
శ్రీదేవి మాల్: టైగర్ జిందా హై

కాజీపేట

భవాని: హాలో
శాంభవి: ఎంసీఏ

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 4, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారు పెద్దల సహకారంతో సత్ఫలితాలు సాధిస్తారు. కుటుంబ పెద్దల విషయంలో శుభపరిణామాలు సంభవం. బదిలీలు, మార్పులకు ప్రోత్సాహకరం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): విద్యార్థులు పట్టుదలతో వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు, ఏజెన్సీలు, రవాణా రంగాల వారికి శుభప్రదం. కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. చర్యలు, మెయిల్స్ ఉల్లాసం కలిగిస్తాయి.

మిథునరాశి: (మే21-జూన్21): వడ్డీలు, అడ్వాన్సులు, పారితోషికాలు అందుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. అవసరానికి డబ్బు సర్దుబాటవుతుంది. పెట్టుబడులు లాభిస్తాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): కొత్త పరిచయాలు ఏర్పడతాయి. జనసంబంధాలు విస్తరించుకునేందుకు ప్రయత్నిస్తారు. సంకల్పం నెరవేరుతుంది. భాగస్వామ్యాలపై కీలక నిర్ణయాలు తీసుకుంటారు. శ్రీవారు, శ్రీమతి గురించి ఆలోచిస్తారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఆరోగ్యంపై దృష్టి సారిస్తారు. ఆస్పత్రులు సందర్శిస్తారు. విందు వినోదాల్లో పాల్గొంటారు. రాజకీయ, సినీ, ఆధ్యాత్మిక, సేవా రంగాల వారు కొత్త ప్రాజెక్టులు చేపడతారు. గతం నెమరు వేసుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): షాపింగ్, సమావేశాలు, బృందకార్యక్రమాలు ఉల్లాసం కలిగిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పెట్టుబడులు లాభిస్తాయి. ప్రేమానుబంధాలు బలపతాయి. మ్యూచువల్ ఫండ్స్, బ్యాంకు లావాదేవీలకు అనుకూలం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వృత్తి, వ్యాపారాల్లో మార్పులు ఉల్లాసం కలిగిస్తాయి. లక్ష్య సాధనలో పైఅధికారులు, ప్రముఖులు సహకరిస్తారు. గౌరవ పదవులు అందుకుంటారు. కుటుంబ వ్యవహారాలు ఉల్లాసం కలిగిస్తాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): టీచర్లు, రిప్రజెంటేటివ్‌లు, రవాణా రంగాలకు చెందిన వారికి ప్రోత్సాహకరం. దూరంలో ఉన్న వ్యక్తుల నుంచి కీలక సమాచారం లభిస్తుంది. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): పెట్టుబడులు లాభిస్తాయి. రుణాలు, అడ్వాన్సుల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వాయిదాలపై విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక విషయాల్లో గత అనుభవం తోడ్పడుతుంది. దాన ధర్మాలకు వెచ్చిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ప్రత్యర్థులపై విజయం సాధిస్తారు. స్పెక్యులేషన్లు లాభిస్తాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సంకల్పం నెరవేరుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వైద్యం, పరిశ్రమలు, వ్యవసాయం, హోటల్ రంగాల వారు గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. విందు వినోదాలు, పర్యటనలు సాంత్వన కలిగిస్తాయి. యోగ ధ్యానాలపై దృష్టి సారిస్తారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): చిన్నారులు, ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

(Dwaraka) https://t.me/telugudailynews

వారసులొస్తున్నారు..!

- బరిలోకి దిగేందుకు రంగం సిద్ధం
- వ్యూహ రచనలో వారసులు
- సామాజిక మాధ్యమాల్లో సర్వేలు



కడియం కావ్య, సుస్మితా పటేల్, ప్రహ్లాద్, సిరికొండ ప్రదీప్, ప్రశాంత్, క్రాంతి, దాస్యం అభినవ్ భాస్కర్

ఆంధ్రజ్యోతి - వరంగల్ రూరల్

ఓరుగల్లు వారసత్వ రాజకీయాలు ఊపందుకున్నాయి. ప్రజాప్రతినిధులు తమ పిల్లలను రాజకీయాల్లోకి రావొద్దని చెప్తూనే, వారి ఆసక్తిని బట్టి ప్రోత్సహిస్తున్నారు. ఇప్పటికే పలు కార్యక్రమాల్లో వారిని భాగస్వాములను చేస్తున్నారు. కొందరైతే ఏకంగా రాజకీయంగా పెద్ద పదవులు కాకపోయినా ప్రజలతో మమేకమవడానికి చిన్న పదవులతో సరిపెడుతున్నారు. వారసులు కూడా తమదైన శైలిలో రాజకీయాలను సోషల్ మీడియాతో ముడిపెట్టి తమ ఆసక్తిని ప్రజాభిముఖంగా తెలియజేస్తున్నారు. రాష్ట్రంలో రాజకీయాలకు ప్రధాన వేదికగా ఉన్న వరంగల్‌లో ఇప్పుడు కొత్తగా జిల్లాలో వారసత్వ రాజకీయాలు పురుడుపోసుకుంటున్నాయి. ఎవరికే వారే తమ వారసులను రాబోయే ఎన్నికలకు సమాయత్తం చేయడంలో బిజీగా మారిపోయారు. వారసులు సైతం సామాజిక మాధ్యమాలను వేదికగా చేసుకొని రాజకీయంగా ఎదిగేందుకు అవసరమైన వ్యూహాలను సిద్ధం చేసుకుంటున్నారు. గతంతో పోలిస్తే ఇప్పుడు లీడింగ్‌లో ఉన్న నేతల వారసులంతా ఉన్నత విద్యావంతులే.

కొండా ఇంటా సుస్మిత

వరంగల్ తూర్పు ఎమ్మెల్యే ఉన్న కొండా సురేఖ, ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు దంపతులు తమ కుమార్తె సుస్మితా పటేల్‌ను తమ రాజకీయ వారసురాలిగా గతంలోనే ప్రకటించారు. సుస్మితా పటేల్ వరంగల్ రూరల్ జిల్లా గీసుగొండ మండలం వంచనగిరి పీఏసీఎస్ చైర్మన్‌గా గతంలో పనిచేశారు. అంతేకాకుండా సురేఖ ఎన్నికల ప్రచార సమయంలో సుస్మితా పటేల్ కీలకపాత్ర పోషించి ఆమె గెలుపునకు కృషిచేశారు. ప్రచార సమయంలో విస్తృతంగా పర్యటించిన నేపథ్యం ఉండడంతో నియోజకవర్గంలో మంచి సంబంధాలున్నాయి. ఇదిలాఉంటే సుస్మితా వృత్తిపరంగా వైద్యురాలు కావడంతో ప్రస్తుతం హైదరాబాద్‌లో ఓ ఆస్పత్రి వ్యవహారాలను చూసుకుంటున్నారు. సామాజిక మాధ్యమంలో కొండా సురేఖ అఫీషియల్ పేజీ ద్వారా ఇప్పటికే ఓ సర్వేను సైతం నిర్వహించారు. తన వారసురాలి రాజకీయ ప్రవేశానికి ఫేస్‌బుక్ వేదికగా మూడు నెలల క్రితం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. ఈ సర్వేలో సుస్మిత ఎమ్మెల్యే పోటీ చేయాలంటూ అనుకూలంగా అభిప్రాయాలు రావడంతో కొండా దంపతులు ఎక్కడి నుంచి బరిలోకి దింపాలనే యోచన చేస్తున్నారు. భూపాలపల్లి నియోజకవర్గం నుంచి బరిలో దిగుతారనే ప్రచారం ఒక పక్క జరుగుతుండగా, ఇటీవల అక్కడ కొండా ఫ్లెక్సీలను అభిమానులు ఏర్పాటు చేయడంతో అందరి దృష్టిపడింది.

కడియం కావ్య ఆరంగేట్రం

టీఆర్ఎస్ పార్టీలో కీలకంగా ఉన్న డిప్యూటీ సీఎం శ్రీహరి ఇంటి నుంచి డాక్టర్ కావ్య పేరు వినిపిస్తోంది. గత పార్లమెంట్ ఉప ఎన్నిక సమయంలో ఎంపీగా బరిలో దిగేందుకు ఆసక్తి చూపెట్టడంతో పార్టీ కూడా పేరును పరిశీలించింది. చివరి క్షణం వరకు పేరు ఖరారుపై ఉత్కంఠ ఉన్నా, ఆ తర్వాత పసునూరి దయాకర్ పేరును పార్టీ ఖరారు చేసింది. అప్పటి నుంచి డిప్యూటీ సీఎం శ్రీహరి వెంట తరుచుగా సామాజిక సేవా దృక్పథంతో పలు కార్యక్రమాల్లో పాల్గొంటూ వస్తున్నారు. మరోపక్క స్టేషన్ ఘన్‌పూర్, వర్ధన్నపేట రెండు నియోజకవర్గాల్లో కార్యక్రమాల్లో పాల్గొంటుండడంతో ఈ రెండింటిలో ఏదో ఒక దగ్గరి నుంచి బరిలో నిలిచే అవకాశం ఉన్నట్టు టీఆర్ఎస్ శ్రేణులు చెప్తున్నాయి.

అజ్మీరా ఇంట ప్రహ్లాద్

సీనియర్ రాజకీయ నాయకుడు మంత్రి అజ్మీరా చందులాల్ ఇంటి నుంచి ఆయన కుమారుడు ప్రహ్లాద్ రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఉంటూనే నియోజకవర్గం మొత్తం పర్యటిస్తూ ప్రజలకు, పార్టీ శ్రేణులను కలుపుకొని తిరుగుతున్నాడు. కార్యకర్తలతోని నిత్యం టచ్‌లో ఉంటూ నియోజకవర్గ సమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపెడుతూ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

స్పీకర్ ఇంట్లో ముగ్గురు

టీఆర్ఎస్ ఆవిర్భావం నాటి నుంచి క్రియాశీలకంగా ఉంటూ సీఎంకు అత్యంత ఆప్తుడిగా ఉంటున్న భూపాలపల్లి ఎమ్మెల్యే, శాసనసభాపతి సిరికొండ మధుసూదనాచారి ఇంట్లో కూడా ముగ్గురు తనయులు రాజకీయాల్లో కీలకంగా పనిచేస్తున్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో ముగ్గురు కుమారులు రాజకీయ రంగ ప్రవేశం చేసి పార్టీలో జిల్లా స్థాయి పదువులు పొందినా, ప్రస్తుతం మండలాలకు పరిమితమైపోయారు.

దాస్యం ఇంటి నుంచి అభినవ్

మాజీ మంత్రి దాస్యం ప్రణయభాస్కర్ ఇంటి నుంచి ఇప్పటికే ఇద్దరు సోదరులు వినయభాస్కర్, విజయభాస్కర్ రాజకీయాల్లో కీలకంగా ఉన్నారు. వీరిద్దరితో పాటుగా తాజాగా మరో వారసుడి పేరు తెరమీదకి వచ్చింది. ప్రణయభాస్కర్ కుమారుడైన అభినవ్ భాస్కర్ పేరు కొన్ని నెలలుగా నియోజకవర్గంలో ప్రచారంలో ఉంది. బాబాయ్ వినయభాస్కర్‌తో కలిసి నియోజకవర్గంలో ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ వారికి చేరువయ్యారు. ఎంబీఏ ఫైనాన్స్ చదివి అమెరికాలో కొన్నేళ్ల పాటు ఉండి వచ్చిన అభినవ్ చిన్ననాటి నుంచే రాజకీయాలపై ఆసక్తి. రాజకీయ నేతగా ఎదగడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.

యువకిశోరాలపై ఆసక్తి

రాష్ట్రంలో రాజకీయ వారసత్వం మామూలే. సీఎం కేసీఆర్ ఇంటి నుంచి కేటీఆర్, కవిత, హరీశ్‌రావు వంటి యువ నేతల హవా కొనసాగుతుంటే ఇలాంటి యువ కిశోరాలే తమ నాయకులుగా ఉండాలని యువత ఆసక్తిని కనబరుస్తోంది. సామాజిక మాధ్యమాల్లో రాజకీయాల్లో యువత ఉండాలని బలంగా కోరుతున్నారు. యువత రాజకీయాల్లో ఉండడం మూలంగా భారీగా మార్పులు వచ్చే అవకాశం ఉంటుందని పోస్టింగులు పెడుతూ వారసులను ఉత్సాహపరుస్తున్నారు.

ప్రముఖ వైద్యుడు విశ్వనాథరావు మృతి

అమెరికాలో చికిత్సపొందుతూ కన్నుమూత



కాజీపేట, జనవరి 1: ప్రముఖ వైద్యుడు విశ్వనాథరావు సోమవారం అమెరికాలో కన్నుమూశారు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మెరుగైన చికిత్స కోసంఅమెరికా వెళ్లారు. అక్కడే ఆయన మృతి చెందారు. భారత కాలమానం ప్రకారం ఆయన అమెరికాలో మధ్యాహ్నం 2.45 గంటలకు మరణించారు. విశ్వనాథరావు వయసు 75 సంవత్సరాలు. ఆయనకు భార్య కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ సులోచన, కూతురు డాక్టర్ లలిత, కుమారుడు డాక్టర్ పవన్ కుమార్ ఉన్నారు. కూతురు లలిత అమెరికాలో ఉంటున్నారు. కూతురు వద్ద ఉంటూ చికిత్స పొందుతుండగా తుదిశ్వాస విడిచారు.

విశ్వనాథరావు స్వగ్రామం కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లోని సింగాపురం. తల్లిదండ్రులు కమలాబాయి, శ్రీనివాసరావు. మాజీ ఎంపీ స్వర్గీయ వొడితెల రాజేశ్వర్‌రావు, రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతారావు స్వయాన ఆయన సోదరులే. మాజీ ప్రధాని స్వర్గీయ పి.వి.నర్సింహారావుకు సమీప బంధువు కూడా. హన్మకొండలో ఆయన విద్యాభ్యాసం జరిగింది. 1969లో వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీలో మెడిసిన్ పూర్తి చేశారు. కాజీపేటలో మొట్టమొదటి సారిగా రవి నర్సింగ్ హోంను స్థాపించారు. పేద ప్రజలకు వైద్యుడిగా విశిష్టమైన సేవలు అందించారు. కాజీపేట వాసులకు ఆయన సుపరిచితుడు. రైల్వే ఉద్యోగులు, కార్మికులు, రైతులు, నిరుపేదలకు వైద్యపరంగా అండగా ఉన్నారు. మడికొండ, ధర్మసాగర్ చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలు వైద్యం కోసం డాక్టర్ విశ్వనాథరావు దగ్గరికే వచ్చేవారు. చేయితిరిగిన వైద్యుడిగా, సౌమ్యునిగా, వివాదరహితుడిగా పేరుంది. విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడిగా పని చేశారు. గణపతి నవరాత్రి ఉత్సవాల కమిటీ అధ్యక్షుడిగా విశేషమైన సేవలు అందించారు. ఇండియ్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా సేవలు అందించారు. కిట్స్ వరంగల్, కిట్స్ రాంటెక్, కిట్స్ సింగాపురం, వరంగల్ పబ్లిక్ స్కూల్, వొడితెల ఎడ్యుకేషన్ సొసైటీ, ఏకశిల ఎడ్యుకేషన్ సొసైటీలోనూ డైరెక్టర్‌గా ఉన్నారు. స్వర్గీయ సద్గురు శివానందమూర్తి ప్రియశిష్యులు అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించారు. వందలాదిగా ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించి పేదలకు ఉచితంగా సేవలు అందించారు. రచయితలు, సాహితీ వేత్తలు, కళాకారులతోనూ ఆయనకు అనుబంధం ఉంది. కాళోజీ వంటి వారితో డాక్టర్ విశ్వనాథరావుకు సాన్నిహిత్యం ఉంది. బ్రాహ్మణ సేవా సమితి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు.

విశ్వనాథరావు మృతితో అటు హుజూరాబాద్, ఇటు వరంగల్‌లోనూ విషాద ఛాయలు అలముకున్నాయి. హుస్నాబాద్ ఎమ్మెల్యే వి.సతీష్‌బాబు, మాజీ ఎమ్మెల్యేలు ఎం. సత్యనారాయణ రెడ్డి, మార్తినేని ధర్మారావు, డాక్టర్ సాంబశివరావు, మాజీ ప్రధాని స్వర్గీయ పి.వి. నర్సింహారావుకు సమీప బంధువు కూడా. పలువురు ప్రముఖులు, సన్నిహితులు, అభిమానులు కాజీపేటలోని ఆయన స్వగృహానికి వెళ్లి నివాళులర్పించారు. చిత్రపటానికి పూల మాల వేసి అంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.



విశ్వనాథరావు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్

బిల్ట్ కార్మికులను పట్టించుకోని ప్రభుత్వాలు

- టీపీసీసీ సమన్వయకర్త వీరయ్య
- కొనసాగుతున్న దీక్షలు



కార్మికులతో మాట్లాడుతున్న వీరయ్య

మంగపేట, జనవరి 1 : మూడున్నర ఏళ్ల నుంచి బిల్ట్ ఫ్యాక్టరీలో పల్ప్ ఉత్పత్తి నిలిచిపోయి వందలాది మంది కార్మికులు రోడ్డున పడ్డారని, వారు ఉపాధి కరువై అల్లాడుతుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదని టీపీసీసీ సమన్వయకర్త, ములుగు మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య ధ్వజమెత్తారు.

జయశంకర్ జిల్లా కమలాపురంలో బిల్ట్ కార్మికులు చేపట్టిన రిలే నిరాహారదీక్షలో ఆయన సోమవారం కూర్చొని సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా వీరయ్య మాట్లాడుతూ ప్రభుత్వాలు ఫ్యాక్టరీ ఉన్నతస్థాయి యాజమాన్యాన్ని పిలిపించకుండా చర్చలు జరుపకుండా కాలయాపన చేస్తూ కార్మికుల ఉసురు పోసుకుంటున్నాయన్నారు. 32 నెలల నుంచి వేతనాలను చెల్లించకుండా యాజమాన్యం మొండికేయడాన్ని చూస్తే ప్రభుత్వాలు యాజమాన్యంతో లోపాయికారి ఒప్పందం కుదుర్చుకున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఆరోపించారు. ఇప్పటికైనా మంత్రి చందులాల్, ఎంపీ సీతారాంనాయక్ చొరవ తీసుకుని సీఎం కేసీఆర్ వద్దకు కార్మిక నాయకులను తీసుకెళ్లి ఉన్నతస్థాయి యాజమాన్యంతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సీఎం కేసీఆర్ ప్రగతి భవనాన్ని కార్మికులతో కలిసి ముట్టడిస్తామని వీరయ్య హెచ్చరించారు. మైల జయరామిరెడ్డి, అల్లె జనార్దన్, మాదరి రామయ్య, చింత సురేష్, పూజారి సురేందర్ బాబు, కొమరగిరి సురేష్,దూళిపాల విజయ్ కుమార్, పూజారి సమ్మయ్య, బూర లక్ష్మీనారాయణగౌడ్ తదితరులు ఉన్నారు.

24వ రోజుకు చేరిన దీక్షలు

బిల్ట్ కార్మికుల నిరాహారదీక్షలు సోమవారం నాటికి 24వరోజుకు చేరుకున్నాయి. వారి దీక్షలో కమలాపురానికి చెందిన కోడెపాక నారాయణ, కొయ్యల పురుషోత్తం పాల్గొని సంఘీభావం తెలిపారు.

అఘాయిత్యాలపై రంగవల్లిక సందేశం



రంగవల్లికను తిలకిస్తున్న పట్టణ ప్రముఖులు

పరకాల, జనవరి 1: దేశంలో జరిగే అఘాయిత్యాలపై ప్రతీ ఒక్కరు స్పందించాలని కోరుతూ పరకాల పట్టణానికి చెందిన ఎల్లెంకి శోభారాణి నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా సోమవారం తమ ఇంటి ఎదుట రంగవల్లిక వేసి ప్రజలకు సందేశాన్ని అందించారు.

శోభారాణి మాట్లాడుతూ చిన్న పిల్లలపై అఘాయిత్యాలు, రైతుల ఆత్మహత్యలు, గోసంరక్షణ, విదేశీ వస్తువుల వాడకం, కిడ్నాప్‌లు, డ్రగ్స్, ఉగ్రవాదం తదితర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ రంగవల్లిక వేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నగరపంచాయతీ చైర్మన్ మార్త రాజభద్రయ్య, కాంగ్రెస్ నాయకుడు బండి సారంగపాణి, శ్రీరాం రవీందర్, గుండు సుధాకర్, ఎల్లెంకి వీరేష్‌బాబు తిలకించి అభినందించారు.

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

మేడారానికి జాతీయ హోదా దక్కేనా..?

- నేడు ఢిల్లీకి వెళ్లనున్న దేవాదాయ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి
- కేంద్ర గిరిజన శాఖ మంత్రిని కలవనున్న మంత్రి బృందం
- కేంద్రంపై జాతీయ హోదాపై టీఆర్ఎస్, బీజేపీ నేతల ఒత్తిడి

(ఆంధ్రజ్యోతి, భూపాలపల్లి)

ఆసియా ఖండంలోని అతిపెద్ద గిరిజన జాతర మేడారం. దశాబ్దాల కాలం నుంచి మేడారం జాతరకు జాతీయ హోదా ఇవ్వాలనే డిమాండ్ ఉంది. ఈ నెల 31 నుంచి మహాజాతర జరగనున్న నేపథ్యంలో మరోసారి మేడారం జాతీయ పండుగగా గుర్తించాలనే డిమాండ్ తెరపైకి వచ్చింది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం మేడారం జాతీయ పండుగగా గుర్తించాలంటూ కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చింది. బీజేపీ నేతలు సైతం మేడారం జాతర ప్రాశస్త్యంపై కేంద్ర గిరిజన శాఖమంత్రి జువల్‌ఓరంను కలిసి వివరించారు. తాజాగా దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఢిల్లీకి మంగళవారం వెళుతుండడంతో మేడారం జాతీయ పండుగపై ఆశలు చిగురిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే...



1996న రాష్ట్ర పండుగగా గుర్తింపు..

మేడారం మహాజాతరకు తెలంగాణతో పాటు ఏపీ, ఒడిషా, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుంచి లక్షల సంఖ్యలో భక్తులు వస్తుంటారు. అయితే మహాజాతరకు నిజాం కాలంలోనే గుర్తింపు లభించింది. 1889 నుంచి నిజాం ప్రభుత్వం ముస్లిం మత వ్యవహారాలను పర్యవేక్షించేందుకు ఓ శాఖను ఏర్పాటు చేసింది. ఈ శాఖ ఆధ్వర్యంలో హిందు దేవాలయాలను పర్యవేక్షించేవారు. ఆ కాలంలోనే మేడారం జాతర రెవెన్యూ శాఖ పర్యవేక్షణలో జరిగేది. 1944 నుంచి ప్రభుత్వం జాతర కోసం ఏర్పాట్లు చేయడం ప్రారంభించింది. రెవెన్యూ అధికారుల పర్యవేక్షణలోనే జాతర ఆదాయ వ్యయాలు జరిగేవి. 1958లో జాతర ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ పరిధిలోకి వచ్చింది. 1967లో మేడారం జాతర దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకువచ్చారు. అప్పటి నుంచి దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో జాతర జరుగుతూ వస్తోంది. కాగా, 1996లో రాష్ట్ర ప్రభుత్వం మేడారం జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించింది. అప్పటి వరకు చుట్టుపక్కల భక్తులే జాతరకు వచ్చేవారు. రాష్ట్ర పండుగగా గుర్తింపు లభించినప్పటి నుంచి ఉమ్మడి రాష్ట్రం నుంచి ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేశారు. 1998లో 60లక్షలకు పైగా భక్తులు రాగా, అది 2016నాటికి కోటి మంది భక్తులకు చేరింది. రాష్ట్ర పండుగ కావడంతో ప్రభుత్వం కూడా ప్రతీ ఏటా సుమారు రూ.100కోట్ల వరకు జాతర అభివృద్ధికి ఖర్చు చేస్తోంది. ఈ ఏడాది కూడా 1.20కోట్ల మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నట్లు అంచనా వేసి ఏర్పాట్లు చేస్తున్నారు.

జాతీయ పండుగగా గుర్తించాలని..

మేడారం సమ్మక్కసారలమ్మ జాతరను గిరిజనులే కాకుండా గిరిజనేతరులు కూడా పెద్ద సంఖ్యలో హాజరవుతున్నారు. ప్రతీ రెండేళ్లకోసారి జరిగే జాతరకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు వస్తుండడంతో ప్రాముఖ్యం పెరిగింది. దీంతో 2000 సంవత్సరం నుంచే జాతరను జాతీయ పండుగగా నిర్వహించాలనే డిమాండ్ తెరపైకి వచ్చింది. ఉద్యమ సమయంలోనూ టీఆర్ఎస్ కూడా మేడారంను జాతీయ పండుగగా నిర్వహించాలని డిమాండ్ చేసింది. అయితే 2014లో టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత మొదటిసారిగా 2016లో మహాజాతర జరిగింది. ప్రస్తుతం జరగబోయే జాతర టీఆర్ఎస్ ప్రభుత్వంలో రెండోది. జాతర ఏర్పాట్లు జరుగుతున్న సమయంలోనే జాతీయ హోదాపై ప్రభుత్వంలో కదలిక వచ్చింది. ఇప్పటికే గిరిజన వ్యవహారాల శాఖ కమిషనర్ మహేష్‌దత్‌ఎక్కా ఆధ్వర్యంలో కేంద్ర గిరిజన సంక్షేమశాఖకు లేఖ రాశారు. మేడారం జాతరను జాతీయ పండుగగా ఎందుకు గుర్తించాలో వివరిస్తూ ఒక నివేదిక సమర్పించారు. అనంతరం రాష్ట్రానికి చెందిన పలువురు ఎంపీలు, మంత్రులు కూడా కేంద్ర ప్రభుత్వంపై ఇదే అంశంపై ఒత్తిడి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలోనే బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి పొలుసాని మురళీధర్‌రావు నేతృత్వంలోనూ రాష్ట్ర బీజేపీ నేతలు కేంద్ర గిరిజన శాఖ మంత్రి జువల్‌ఓరంను కలిసి మేడారం జాతీయ హోదాపై చర్చించారు.

అంతేకాకుండా జాతరకు వచ్చే భక్తుల వివరాలు, జాతీయ పండుగగా గుర్తిస్తే ఏర్పడే అభివృద్ధిపై వివరించారు. దీనికి సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి త్వరలో నిర్ణయం ప్రకటిస్తామని బీజేపీ నేతలకు హామీ ఇచ్చారు. ఇది జరిగి వారం కావస్తోంది.

ఈ నేపథ్యంలో ఇటీవల హైదరాబాద్‌లోని సచివాలయంలో జరిగిన మేడారం అభివృద్ధి సమీక్ష సమావేశంలోనూ జనవరి 2న రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి నేతృత్వంలో ఓ బృందం కేంద్ర మంత్రిని కలవనుందని అప్పట్లో ప్రకటించారు. ఈ మేరకు మంగళవారం ఇంద్రకరణ్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్రానికి చెందిన ఎంపీలు, ఢిల్లీలోని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుతోపాటు కేంద్ర గిరిజన శాఖ మంత్రి జువల్‌ఓరంను కలిసి మేడారానికి జాతీయ పండుగగా గుర్తింపునివ్వాలని కోరనున్నారు. అంతేకాకుండా ప్రస్తుతం జరిగే జాతరకే కేంద్ర మంత్రులతోపాటు గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారులను కూడా ఆహ్వానించనున్నారు.

చిగురిస్తున్న ఆశలు..

మేడారం జాతరకు జాతీయ పండుగ గుర్తింపు కోసం రాష్ట్ర ప్రభుత్వంలోనూ అటు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీలోనూ కదలిక రావడంతో భక్తుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. జాతర నాటికైనా గుర్తింపు వస్తే 2020 జాతరకు కేంద్రం నుంచి భారీమొత్తంలో నిధులు వచ్చే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వమే స్వయంగా జాతీయ స్థాయిలో మేడారానికి ప్రచారం కల్పించనుంది. వివిధ ప్రాంతాల నుంచి వరంగల్ వరకు జాతర కోసం ప్రత్యేక రైళ్లను, అవసరమైతే విమానయాన సర్వీసులు కూడా ఏర్పాటు చేసే అవకాశం ఉంటుంది. దీంతోపాటు జాతర అభివృద్ధి మొత్తం కేంద్రం చేతుల్లోకి వెళుతుంది. ఈ నేపథ్యంలో మేడారం జాతర పెద్దఎత్తున అభివృద్ధి జరిగే అవకాశం ఉందని భక్తులు భావిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు ఫలిస్తే ఈ జాతరకే జాతీయ పండుగ హోదా రావచ్చుననే ఆశతో భక్తులు ఎదురుచూస్తున్నారు.



సీఎండీకి అభినందనలు తెలుపుతున్న ఉద్యోగ సంఘాల నాయకులు

సీఎం కేసీఆర్ పట్టుదలతోనే 24గంటల విద్యుత్

ఎన్‌పీడీసీఎల్ సీఎండీ ఎ.గోపాల్‌రావు

అభినందనలు తెలిపిన ఉద్యోగ సంఘాల నాయకులు

రెవెన్యూ కాలనీ, జనవరి 1(వరంగల్ అర్బన్) : 1వ తేదీ నుంచి వ్యవసాయానికి 24 గంటల నిరంతరాయ ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నట్లు ఎన్‌పీడీసీఎల్ సీఎండీ అన్నమనేని గోపాల్‌రావు తెలిపారు. ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు దీక్షా, పట్టుదల, దూరదృష్టి వల్లనే రైతులకు 24గంటల ఉచిత విద్యుత్ సాధ్యమైందన్నారు. సోమవారం హన్మకొండ నక్కలగుట్టలోని విద్యుత్ భవన్‌లో 2018 నూతన సంవత్సరం సందర్భంగా ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు సీఎండీకి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా సీఎండీ అన్నమనేని గోపాల్‌రావు మాట్లాడుతూ అసాధ్యాన్ని సుసాధ్యం చేయగల ఘనత ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావుకే దక్కిందన్నారు. మూడున్నరేళ్ల అనతికాలంలోనే ఇంతటి ఘన విజయం సాధించిన సందర్భంగా ప్రతీ ఉద్యోగికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రైతులకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నందుకు ఈ చారిత్రక ఘట్టంలో అందరు భాగస్వామ్యం కావడం గర్వంగా ఉందన్నారు. రైతులకు తొమ్మిది గంటల విద్యుత్ అందించినప్పుడు అత్యధిక డిమాండ్ 2629 మెగావాట్ల విద్యుత్, విద్యుత్ వినియోగం 43.5 మిలియన్ యూనిట్లుగా నమోదు అయిందన్నారు. 24 గంటల్లో 56 మిలియన్ యూనిట్లకు విద్యుత్ వినియోగం చేరుకునే అవకాశం ఉందన్నారు.

మిషన్ భగీరథకు సంబంధించిన పనులను నిర్దేశించిన సమయంలో తప్పక పూర్తి చేయాలని కోరారు. కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను వెంటనే మంజూరు చేయాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ 3246 కొత్త పోస్టులను ఎన్‌పీడీసీఎల్‌కు ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ బి.వెంకటేశ్వర్‌రావు, సీజీఎంలు సంధ్యారాణి, అశోక్‌కుమార్, మధుసూదన్, సదర్‌లాల్, చీఫ్ విజిలెన్స్ నార్ల యాదగిరి, జీఎంలు చిమ్మని రవీందర్, వెంకటనారాయణ, తిరుమలరావు, గౌతంరెడ్డి, అన్నపూర్ణ, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

లక్నవరానికి పోటెత్తిన పర్యాటకులు

గోవిందరావుపేట, జనవరి 1 : ప్రముఖ పర్యాటక క్షేత్రమైన లక్నవరం సరస్సు అందాలను వీక్షించేందుకుగాను పర్యాటకులు భారీగా తరలివచ్చారు. 2018 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని యువతీ యువకులు సరస్సువద్దకు చేరుకొని ప్రకృతి ఒడిలో సేదతీరారు. పలువురు మేడారం వనదేవతలను దర్శించుకున్న అనంతరం సాయంత్రం లక్నవరం చేరుకొని ఉయ్యాల వంతెనపై పర్యటించారు. సరస్సులో టూరిజం శాఖ ఏర్పాటుచేసిన బోటులో షికారుచేస్తూ ఉత్సాహంగా గడిపారు.

లక్నవరం రోడ్డులో ట్రాఫిక్ జామ్..

భారీగా తరలివచ్చిన పర్యాటకులతో లక్నవరం ప్రాంతమంతా కిక్కిరిసిపోయింది. సాయంత్రం 4గంటల ప్రాంతంలో సరస్సు అందాలను వీక్షించిన అనంతరం తిరుగు ప్రయాణమయ్యేవారి వాహనాలతోపాటు సరస్సుకు చేరుకునే వాహనాలతో బుస్సాపూర్ గ్రామం నుంచి మొదలుకొని సరస్సు కట్టవద్దకు ట్రాఫిక్ జామ్ అయింది. దీంతో పర్యాటకులు రెండు గంటలపాటు ఇబ్బందులకు గురయ్యారు. సుమారు కిలోమీటరు పొడవున మూడులైన్లలో వాహనాలు రావడంతో తీవ్ర అంతరాయం ఏర్పడింది. క్లియర్ చేసేందుకు పోలీసులు లేకపోవడంతో పర్యాటకులే వాహనాలను క్లియర్ చేసుకోవల్సి వచ్చింది.





ఉయ్యాల వంతెనపై పర్యాటకులు, బుస్సాపూర్-సరస్సు కట్ట దారిలో ట్రాఫిక్‌జామ్

విద్యుత్ వినియోగదారుల సమస్యలపై లోకల్‌కోర్టు

రెవెన్యూ కాలనీ, జనవరి 1(వరంగల్ అర్బన్) : విద్యుత్ వినియోగదారుల సమస్యలపై లోకల్ కోర్టులు నిర్వహిస్తున్నట్లు సీజీఆర్ఎఫ్ 1 చైర్మన్ కందుల కృష్ణయ్య తెలిపారు. సోమవారం హన్మకొండ నక్కలగుట్టలోని విద్యుత్ వినియోగదారుల ఫోరంలో జనవరి నెలకు సంబంధించిన లోకల్‌కోర్టుల షెడ్యూళ్లను ఆయన విడుదల చేశారు.

ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ ఈనెల 3న జగిత్యాల సర్కిల్ పరిధిలోని కథలాపూర్ సెక్షన్ కార్యాలయం, 4న కరీంనగర్ సర్కిల్ పరిధిలోని చెంజర్ల సెక్షన్ కార్యాలయం, 5న పెద్దపల్లి సర్కిల్ పరిధిలోని జూలపల్లి సెక్షన్ కార్యాలయం, 10న బుధవారం మహబూబాబాద్ సెక్షన్ పరిధిలోని ఎల్లంపేట సెక్షన్ కార్యాలయం, 11న వరంగల్ రూరల్ జిల్లా పరిధిలోని నల్లబెల్లి సెక్షన్ కార్యాలయం, 17న జనగామ జిల్లా పరిధిలోని గుండాల సెక్షన్ కార్యాలయం, 18న ఖమ్మం జిల్లాలోని తిరుమలాయపాలెం సెక్షన్ కార్యాలయం, 19న భూపాలపల్లి జిల్లా పరిధిలోని శాయంపేట సెక్షన్ కార్యాలయంలో విద్యుత్ వినియోగదారుల లోకల్‌కోర్టులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ బిల్లులు, విద్యుత్ మీటర్ల సమస్యలపై వినియోగదారులు లిఖితపూర్వకంగా ఫిర్యాదులు అందించాలని కృష్ణయ్య తెలిపారు. తనతోపాటు మెంబర్లు ఈశ్వరయ్య, ఆర్.చరణ్‌దాస్, ఆనందరావు పాల్గొని ఫిర్యాదులు స్వీకరిస్తారన్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews

ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి



పాలకుర్తిలో మాట్లాడుతున్న దయాకర్‌రావు

- నూతన సంవత్సర కానుకగా 24గంటలు నిరంతర విద్యుత్
- పాలకుర్తి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు

దేవరుప్పుల, జనవరి 01: కొత్త సంవత్సరంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని పాలకుర్తి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని సీతారాంపురం గ్రామంలోని అనాథ శరణాలయంలోని వృద్ధులకు, గ్రామంలోని పేదలకు ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చద్దర్లు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. డిసెంబర్-31 అర్ధరాత్రి నుంచి 24గంటలు త్రీఫేజ్ నిరంతర విద్యుత్ కేసీఆర్ అందిస్తున్నందుకుగాను కార్యకర్తలు కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. ఆ తర్వాత గ్రామంలో కొందరు టీఆర్‌ఎస్‌లో చేరుతున్న వారిని ఆహ్వానించి వారికి కండువాలు కప్పారు. కార్యకర్తలు ఏర్పాటు చేసిన నూతన సంవత్సర సంబురాల్లో ఆయన పాల్గొని కేక్ కట్‌చేసి కార్యకర్తలకు తినిపించారు. గ్రామం లో నిర్మిస్తున్న శ్మశాన వాటిక భవనానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతాంగానికి నూతన సంవత్సర కానుకగా 24గంటలు నిరంతర విద్యుత్ సరఫరా అందిస్తున్నాడన్నారు. ఇప్పటికే అనేక కార్యక్రమాలు చేపడుతూ అమలు పర్చుతున్న కేసీఆర్ ఇంకో ఐదారేళ్లు సీఎంగా ఉంటే రానున్న రోజుల్లో తెలంగాణ ప్రజలకు మంచి భవిష్యత్ తీసుకువస్తాడన్నారు. మారుమూల ప్రాంతంలో వృద్ధ శరణాల యం నెలకొల్పి అనాథలను చేరదీస్తున్న మాశెట్టి లక్ష్మీనారాయణను ఆయన అభినం దించారు. గ్రామంలో పాలకేంద్ర భవనానికి, శ్మశాన వాటికలో బోరుమోటారు కు, శ్మశాన వాటిక వెళ్లే దారి మరమ్మతులకు నిధులు కేటాయిస్తాననీ హామీ ఇచ్చారు. గొల్ల కులం వారు గంగదేవి గుడి నిర్మించుకునేం దుకు ఆర్థిక సాయం అందిస్తానన్నారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేశం, మండల ప్రధాన కార్య దర్శి అనంతోజు కృష్ణమూర్తి, వైస్ ఎంపీపీ కొల్లూరు సోమయ్య, గ్రామ ఉపసర్పంచ్ గుడుగుంట్ల మల్లయ్య, కడవెండి సర్పంచ్ సుడిగల హన్మంతు, నాయకులు జేరిపోతుల సాయిలు, ఉప్పల గిరిప్రసాద్, కాశబోయిన యాకన్న, చింత రవి, లీనారెడ్డి, బస్వ రమే ష్, వీరాచారి, రాంచెంద్రు, బ్రహ్మచారి, పైం డ్ల రవి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాల పరామర్శ

మండలంలో వివిధ కారణాలతో మృతి చెందిన మాలోతు సంతోష్, గడ్డం మల్లయ్య, దేవరుప్పుల ఉపసర్పంచ్ బబ్బూరి యాదగిరి తండ్రి యాకయ్య కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయాన్ని అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ భీముడు, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ నర్సింహారెడ్డి, జి ల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ భిక్షపతి, తీగల సత్తయ్య పాల్గొ న్నారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీ

మండలంలోని కడవెండికి చెందిన కొంగళ్ల శ్రీనివాస్ అనారోగ్యంతో ఆస్పత్రి పాలు కాగా సీఎం రిలీఫ్ ఫండ్ సహాయనిధి నుంచి వచ్చిన రూ. 45వేలు చెక్కును అందజేశారు.

వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా కేసీఆర్ ఘనత

పాలకుర్తి, జనవరి 1, రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని బాగు చేసేందుకు సీఎం కేసీఆర్ నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు ఎమ్మెల్యే దయాకర్‌రావు స్పష్టం చేశారు. సోమవారం మండల కేంద్రంలో నూతన సంత్సరం సందర్భంగా ఆ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే దయాకర్‌రావు కేక్ కట్ చేశారు. అంతకు ముందు రాజీవ్ చౌరస్తాలో కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయ రంగానికి నిరంతర విద్యుత్‌ను అందించి ఘనత సాధించారని అన్నారు. రెండేళ్లలో నియోజకవర్గంలో సాగు, తాగు నీరు, నిరుపేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు, అన్ని గ్రామాల్లో సీసీరోడ్ల నిర్మాణాలు చేపట్టేందుకు కృషి చేస్తానని అన్నారు. అదే విధంగా పార్టీ కోసం పనిచేసే వారి కుటుంబాలకు అండగా ఉంటానని అన్నారు. నియో జకవర్గంలో ఒక్కో గ్రామంలో యువకుల్లో, పార్టీ నాయకుల్లో ఫుల్‌టైం పార్టీకి పని చేసే వారిని ఎంపిక చేసి వారి కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటానని స్పష్టం చేశారు. పార్టీలో గ్రూపులకు తావివ్వకుండా ప్రతి ఒక్కరూ సమన్వయంతో కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్ల నాగిరెడ్డి, పసులాది వెంకటేష్, యాకాంతరావు, దామోదర్, బాలునాయక్, సుధాకర్, కమ్మగాని నాగన్న, పాపారావు, పులి ఎలేంద్ర, ధనుంజయ, యాకస్వామి, మూల వెంకటేశ్వర్లు, దేవరాజ్ తదితరులున్నారు.

'చిత్తశుద్ధితో పోరాడుతాం'

స్టేషన్ ఘన్‌పూర్ టౌన్: ఎన్ని ఆటంకాలు ఎదురైనా వెనకడుగు వేయకుండా స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ప్రజా సమస్యలపై టీడీపీ ఆధ్వర్యంలో చిత్తశుద్ధితో పోరాడతామని టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గట్టు ప్రసాద్ బాబు అన్నారు. సోమవారం స్టేషన్ ఘన్‌పూర్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 10.75 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించే మల్కాపూర్ రిజర్వాయర్ భూ నిర్వాసితులకు పునరావాసంతో పాటు మార్కెట్ రేటు ప్రకారం నష్ట పరిహారం ఇవ్వాలని పోరాడామన్నారు. ఇప్పగూడెం పీహెచ్‌సీ నిర్మించి 2 ఏళ్లయినా ప్రారంభం కాకపోవడంతో టీడీపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించామన్నారు. దీంతో ప్రభుత్వం పీహెచ్‌సీని ప్రారంభించిందన్నారు. ఫత్తేపూర్ విద్యుత్ సబ్‌స్టేషన్ విషయంలో ఇలాగే జరగడంతో ఆందోళన చేయడంతో ప్రారంభం చేశారన్నారు. మిషన్ కాకతీయ పనుల్లో అవినీతిపై ఉద్యమించామన్నారు. దీంతో ప్రభుత్వం ఆరుగురు ఇంజనీర్లను సస్పెండ్ చేసిందన్నారు. తాటికొండ రోడ్డు బ్రిడ్జి, మల్లన్న గండి ఫీడర్ చానల్, ఆశా వర్కర్ల వేతనాల పెంపు సమస్యపై ఉద్యమించామన్నారు. ప్రజా సమస్యలపై పోరాడడంలో మిగతా పార్టీల కంటే ముందున్నామన్నారు. నూతన సంవత్సరంలో కూడా సమస్యలపై ఉద్యమిస్తామన్నారు. నియోజకవర్గంలో రెండో స్థానం టీడీపీదేనన్నారు. రాబోయే రోజులన్నీ టీడీపీయే అన్నారు.

అన్నిరంగాల్లో అభివృద్ధి చేసుకుందాం

పాలకుర్తి శాసనసభ్యుడు ఎర్రబెల్లి దయాకర్‌రావు

కొడకండ్ల జనవరి 1 : పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసుకుందామని పాలకుర్తి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు నియోజకవర్గ ప్రజలకు పిలు పునిచ్చారు. మండలంలోని రామవరంలో ఆయన మాట్లాడుతూ పాలనా సౌలభ్యం కోసం కొత్త జిల్లాలు, కొత్తడివిజన్‌లు, కొత్త మండలాలు ఏర్పడిన పునర్విభజన ఫలాలు 2018లో ప్రజలకు అందుతాయనీ ఆయన ఆకాంక్షించారు. కార్యకర్తలంతా సమన్వయం తో కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. కేసీఆర్ కలల ప్రాజెక్ట్ మిషన్ భగీరథ పను లు పూర్తి కావస్తున్నందున త్వరలో ఇంటిం టికీ స్వచ్ఛమైన నీరు అందిస్తామని తెలిపా రు. మిషన్ కాకతీయతో గ్రామాల్లోని చెరువు లు కళకళలాడుతున్నాయనీ, రబీ పంటకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ రైతన్నలకు అందుతుందనీ తెలిపారు. విద్యాలయాలలో మౌలిక వసతుల కల్పనకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ ఆదిశగా పనులు వేగంగా జరుగు తున్నాయనీ, ఉపాధ్యాయులు మరింత కష్టప డి పదవ తరగతిలో 100 శాతం ఫలితాలు రాబట్టాలని సూచించారు. ఈ సందర్భంగా పెండ్లి రామనర్సమ్మ కుటుంబానికి 47 వేలు, కొడకండ్లకు చెందిన మమత కుటుంబానికి 60వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అంద జేశారు. అంతకుముందు మాజీ ఎఫ్‌ఎస్‌సీ ఎస్ ఛైర్మన్ కటారి నరేందర్ రావు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్య క్రమంలో మాజీ ఏఎంసీ ఛైర్మన్ సింధె రామో జీ, ఎన్. ప్రవీణ్ రావు, బాకీ ప్రేమ్‌కుమార్, మేటి సోమరాములు, శ్రీను, విక్రం, శ్యాం తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎర్రబెల్లి పరామర్శ

దేవరుప్పుల, జనవరి01: మండలంలోని మాధాపురం గ్రామానికి చెందిన టీఆర్‌ఎస్ మండల నాయకుడు వీరారెడ్డి అశోక్‌రెడ్డి తల్లి నీరజాదేవి(92) అనారోగ్యంతో మృతి చెందారు. పాలకుర్తి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ మడికొండ వజ్రమ్మ, ఎంపీటీసీ ధరావత్ రాంసింగ్, నాయకులు మడికొండ ఎల్లయ్య, చంద్రభాను, కోక్యా, ఠాన్‌సింగ్ పాల్గొన్నారు.



చెక్కులను అందజేస్తున్న ఎర్రబెల్లి

కాంగ్రెస్ నుంచి టీఆర్‌ఎస్‌లో చేరికలు

పాలకుర్తి, జనవరి 1: మండలంలోని తొర్రూరు (ఎల్లరాయిని) గ్రామానికి చెందిన గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్లి ఎల్లయ్య, లొంక యాకయ్య, యాదవ సంఘం కార్యదర్శి బక్కయ్య, గోనె బుచ్చయ్యలు సోమవారం తొర్రూరు మండలంలో ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో టీఆర్‌ఎస్‌లో చేరగా వారికి కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దయాకర్‌రావు మాట్లాడుతూ పార్టీలో చేరిన వారందరిని కాపాడుకుంటానని అన్నారు. ఆయన వెంట నల్ల నాగిరెడ్డి, పులి ఎలేంద్ర, ఎంపీటీసీ చిదురాల ధనుంజయ, చిలువేరు పెంటయ్య, నాయిని మల్లారెడ్డి, లొంక మల్లేష్, యాకస్వామి, నాయిని శ్రీనివాసరెడ్డి, అబ్బయ్య, సోమయ్య తదితరులున్నారు.

ప్రజలు అభివృద్ధి పథంలో సాగాలి

ఎమ్మెల్యే రాజయ్య



స్టేషన్ ఘన్‌పూర్ చర్చిలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య

స్టేషన్ ఘన్‌పూర్ టౌన్: నూతన సంవత్సరం 2018లో నియోజకవర్గంతో పాటు ప్రజలు సుఖ శాంతులు, ఆరోగ్యం పొందుతు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఎమ్మెల్యే డాక్టర్ టి. రాజయ్య ఆకాంక్షించారు. సోమవారం స్టేషన్ ఘన్‌పూర్ రోమన్ క్యాథలిక్ చర్చిలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఫాదర్ సురేందర్ ఆధ్వర్యంలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. నూతన సంవత్సరంలో నూతనోత్సాహంతో సమస్యలను అధిగమిస్తు ప్రతి ఒక్కరూ విజయాలను అందుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి ఫాతిమామేరీ, కుమారులు డాక్టర్ క్రాంతిరాజ్, డాక్టర్ విరాజ్, డాక్టర్ సింధూరి, డాక్టర్ శీతల్, టీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

రేపు విద్యుత్ ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరణ

జనగామ కల్చరల్, జనవరి1: తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల సంఘం(327ఐఎన్‌టీయూసీ) సంఘం నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ కార్యక్రమం ఈ నెల 3న వరంగల్‌లో నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా కార్యదర్శి చెట్టిపల్లి నరేందర్‌రెడ్డి తెలిపారు.

సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన సంఘం సబ్ డివిజన్ స్థాయి ఉద్యోగుల సమావేశంలో నరేందర్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ హన్మకొండలోని విష్ణుప్రియ గార్డెన్స్‌లో జరిగే డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి సంఘం ఆలిండియా అధ్యక్షుడు జి.సంజీవరెడ్డి, ట్రాన్స్‌కో సీఎండీ ప్రభాకర్‌రావు తదితరులు హాజరవుతున్నట్లు తెలిపారు.

ఉద్యోగులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

ఈ సమావేశంలో సబ్ డివిజన్ అధ్యక్షుడు వేణు, కార్యదర్శి నరోత్తమ్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు బాలు, కార్యదర్శి వీరాంజనేయులు, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంబాబు, డివిజన్ కోశాధికారి శ్రీ ధర్, రవీందర్‌రావు పాల్గొన్నారు.

గవర్నర్‌ను కలిసిన రెడ్ క్రాస్ రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యుడు

గుండాల, జనవరి1: గుండాల మండల కేంద్రానికి చెందిన రెడ్ క్రాస్ సంస్థ రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యుడు చింతల సత్యనారాయణరెడ్డి సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా గవర్నర్ నరసింహన్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సంస్థ ద్వారా ప్రజలకు చేస్తున్న సేవలను గవర్నర్‌కు వివరించారు. రెడ్ క్రాస్ యాదాద్రి భువనగిరి జిల్లా డైరక్టర్ వీరారెడ్డి ఆయన వెంట ఉన్నారు.

డిప్యూటీ సీఎంకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ

రఘునాథపల్లి: ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరిని హైదరాబాద్‌లోని ఆయన నివాస గృహంలో ఎంపీపీ దాసరి అనిత సోమవారం కలిసి పుష్ప గుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మల్కాపురం లక్ష్మయ్య, ఎంపీటీసీలు మాలోతు నర్సింహ్మా, భూశెట్టి కుమార్, రావుల సురేందర్, నాయకులు దాసరి బుగ్గయ్య, సురేందర్‌రెడ్డి తదితరులున్నారు.



శ్రీహరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీపీ అనిత

(Dwaraka) https://t.me/telugudailynews

మేడారంలోని చిలుకలగుట్ట



చల్లని తల్లుల నిలయం
కంక వనం

మేడారంలో బెల్లం బంగారం అవుతుంది... బెల్లాన్ని అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తే.. కోర్కెలు తీరుతాయనేది భక్తుల విశ్వాసం. దీంతోపాటు తాము విడిది చేసిన కంకవనంలోని ఓ కంక కర్రను ఇంటికి తీసుకెళ్లి, సమ్మక్క తల్లే తమ ఇంటికొచ్చినట్లుగా విశ్వసిస్తారు. రానురాను వందల హెక్టార్లలో మేడారం అడవులు అంతర్ధానమయ్యాయి.. కంకవనాలు క్షీణించిపోయాయి. వందల హెక్టార్ల అడవి చదునైంది... కంకవనాలు అంతరిస్తుండటంతో ఇప్పటికే ముందస్తుగా జాతరకొస్తున్న భక్తులు అడవంతా వెతికి మరీ కంక కర్రలను తీసుకెళ్తున్న వైనంపై కథనమిది.

- సమ్మక్క, సారక్క తల్లులు గద్దెకు వచ్చేముందే ముళ్ల కంక రాక
- గిరిజనులకు సమ్మక్క దొరికింది కంక వనంలోనే
- మేడారం అడవుల్లో అంతరిస్తున్న వనాలు
- సుమారు 2800 హెక్టార్ల అడవి నేలమట్టం
- హరితహారంలోనూ కంకవనాల పరిరక్షణకు కానరాని చర్యలు

ఆంధ్రజ్యోతి, భూపాలపల్లి

గిరిజన ఆరాధ్యదైవంగా కొలిచే సమ్మక్క గిరిజనులకు కంకవనంలోనే లభించిందని ప్రతీతి... కాకతీయులతో యుద్ధం అనంతరం చిలుకలగుట్టలోని కంకవనానికి వెళ్లి సమ్మక్క మాయమైనట్లు చెబుతారు.. మొదట ముళ్లకంకను తీసుకొచ్చి వనదేవతలుగా ప్రతిష్ఠించి పూజలు నిర్వహించడం తర్వాతే.. సమ్మక్కను గద్దె వద్దకు తీసుకురావడం ఆచారంగా వస్తోంది. దీంతో జాతరకు వచ్చే భక్తులు పవిత్రమైన కంకవనం కింద విడిది చేయడంతోపాటు, కంకకర్రను ఇంటికి తీసుకెళ్లడాన్ని అదృష్టంగా భావిస్తుంటారు.

1950 దశకంలో..

మేడారం జాతరకు వచ్చే భక్తులకు కంక కర్రతో భక్తిభావపు అనుబంధం ఉంది. 1950 దశకంలో సవారీకచ్రం, ఎడ్లబండ్లపై, మరికొందరు కాలినడకన జాతరకు చేరుకునే వారు. అప్పట్లో మేడారం కీకారణ్యంగా ఉండేది. మొత్తం కంక వనం మధ్యలో మేడారం ఓ కుగ్రామంగా ఉండేది. దీంతో జాతరకు వచ్చే భక్తులు కంక వనం కిందనే విడిది ఏర్పాటు చేసుకుని సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకుని తిరుగు ముఖం పట్టేవారు. ఇలా ఇంటికి వెళ్లే ముందు తల్లులకు సమర్పించిన బంగారంతోపాటు తాము విడిది చేసిన కంకవనంలోని ఓ కంక కర్రను తీసుకుని ఇంటికి వెళ్లేవారు. వృద్ధులు ఇప్పటికీ జాతరకు వస్తే కంకకర్రను తమ ఇంటికి తీసుకెళ్లడం సంప్రదాయంగా భావిస్తుంటారు. ఇంటికి తీసుకెళ్లిన కంక కర్రను వివిధ రకాలుగా వినియోగించుకుంటారు. కొందరైతే చిన్నచిన్న ముక్కలు చేసి వడ్ల గుమ్ముల్లో దాచుకోగా, మరి కొందరు చేతికర్రగా వినియోగించుకునేవారు. కర్ర పైభాగాన నాగపడిగ రూపంలో కొందరు చెక్కుకునేవారు. అలాగే పల్లెల్లో శివసత్తుల చేతుల్లో ఈ కంక కర్ర కనిపించేది.

అవసరాల కోసం నరికివేతతో..

- మేడారం అడవులు తాడ్వాయి, పస్రా రేంజ్ పరిధిలో ఉన్నాయి. తాడ్వాయి రేంజ్ పరిధిలోని బోడగుట్ట బీట్ పరిధిలో 3,360 హెక్టార్లలో ఈ వనాలు విస్తరించి ఉన్నాయి. ప్రస్తుతం మేడారంలో ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్టాండ్, సమ్మక్కసారలమ్మ గద్దెలు, పోలీసు ఔట్‌పోస్టు, చిలుకల గుట్ట తదితర ప్రాంతాలన్నీ ఈ బీట్ పరిధిలోనే ఉన్నాయి.
- పస్రా రేంజ్ పరిధిలోని నార్లాపూర్ బీట్ కింద 3,270 హెక్టార్లలో అడవి విస్తరించి ఉంది. ఇందులో జంపన్నవాగు, కన్నెపల్లి, ఊరట్టం, నార్లాపూర్, కాల్వపల్లి, తదితర ప్రాంతాలున్నాయి. మొత్తంగా మేడారం పరిధిలో 6,630 హెక్టార్ల అడవి విస్తరించి ఉంది. ఇప్పటికే సుమారు 2,800 హెక్టార్లకుపైగా అటవీ భూములు కనుమరుగైనట్లు తెలుస్తోంది.
- జాతర కోసం ఆర్టీసీ బస్టాండ్, షాపింగ్ కాంప్లెక్స్‌లు, తదితర అవసరాల కోసం అడవిని నరికేశారు.. ఇక రెండేళ్లకోసారి జాతర వచ్చినప్పుడల్లా తాత్కాలికంగా చేపట్టే ప్రభుత్వ, ప్రైవేటు షాపింగ్ కాంప్లెక్స్‌ల కోసం వెదురు కర్రలనే నరికి వాడుతుండటంతో కంకవనాలు మాయమవుతున్నాయి.


కేరాఫ్ చిలుకలగుట్ట...

సమ్మక్క కొలువుండే చిలుకల గుట్టలో మాత్రం కంకవనాలు కనిపిస్తున్నాయి. సమ్మక్కను ప్రతీ జాతరకు ఈ చిలుకలగుట్టలోని కంక చెట్ల మధ్య నుంచే కుంకుమభరిణె రూపంలో గద్దెకు తీసుకొస్తుంటారు. ఏటా జాతరకు వచ్చే భక్తులు కంక కర్రల కోసం చిలుకలగుట్టకు వెళ్లి అడవిని ధ్వంసం చేస్తారనే భావనతో ముందస్తుగా అధికారులు దాని చుట్టూ కంచె ఏర్పాటు చేస్తుంటారు. ఆ ఫలితంగానే ఇప్పటికీ చిలుకల గుట్టలో కంకవనాలు కనిపిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. హరితహారం పథకాన్ని కంక వనాల పరిరక్షణకు వినియోగించుకోవాలి.

కంకవనం అమ్మల నిలయం..

కంక వనం సమ్మక్క, సారలమ్మలకు నిలయం. దీన్ని అమ్మల ప్రతిరూపంగా పూజిస్తాం. అలాంటిది ప్రస్తుతం మేడారం కంక చెట్లు చూద్దామంటే కనిపించడం లేదు. అమ్మవార్ల దర్శనానికి వెళ్లిందంటే ఇంటికి తిరుగు ప్రయాణంలో వెంబడి కంక చెట్లు తీసుకువెళ్లేది. వాటి పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి.

- సంగు రాజమల్లు, జూబ్లీనగర్, రేగొండ మండలం



తల్లులకంటే ముందే గద్దెలపైకి ముళ్లవెదురు..

సమ్మక్కసారలమ్మ తల్లులను గద్దెలకు తీసుకురావడానికి ముందే ఈ కంకకర్ర(ముళ్లవెదురు)ను గద్దెపైకి తీసుకొస్తాం. సమ్మక్క తల్లి కంక వనంలోనే ఉంటుందని విశ్వసిస్తాం. కనీసం కాళ్లకు చెప్పులు కూడా తొడగకుండా కంకను గద్దె వద్దకు తీసుకొస్తాం.. భక్తులు బెల్లంతోపాటు ఈ ముళ్ల వెదురును ఇంటికి తీసుకెళ్లడం సంప్రదాయంగా వస్తోంది.

- కొక్కెర కృష్ణయ్య, సమ్మక్క ప్రధాన పూజారి, మేడారం



నత్తనడకన మరుగుదొడ్ల నిర్మాణం



మేడారం పరిసరాల్లో మరుగుదొడ్ల నిర్మాణ పనులు

మేడారం, జనవరి 01: మేడారం మహాజాతరకు మరో 30 రోజులే గడువు మిగిలింది. ఈనేపథ్యంలో తాడ్వాయి మండలంలోని ఆర్‌డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో మరుగుదొడ్ల నిర్మాణ పనులు నత్తనడకనే సా..గుతున్నాయి. మరుగుదొడ్ల కొరత కారణంగా ముందస్తుగా మొక్కులు చెల్లించుకునేందుకు వస్తున్న భక్తులు ఇబ్బందిపడుతున్నారు. సంబంధిత అధికారులు పనుల్లో వేగం పెంచే దిశగా కృషిచేయాలి.

వనదేవతల దీవెనల కోసం..

మేడారం, జనవరి 01 : మహాజాతర సమీపిస్తుండటంతో ముందస్తుగా మొక్కులు చెల్లించుకునేందుకు మేడారానికి వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతోంది. తాజాగా సోమవారం భక్తజనం పెద్దసంఖ్యలో వనదేవతలను దర్శించుకున్నారు. జంపన్నవాగులో స్నానాలు చేసి గద్దెలవద్దకు చేరుకున్నారు. తమపై కరుణ చూపాలంటూ చల్లని తల్లులను వేడుకుంటూ పసుపు, కుంకుమ, బెల్లం(బంగారం), చీర,సారె, పూలు, పండ్లు, కోళ్లు, మేకలు, గొర్రెలను సమర్పించుకొని మొక్కులు చెల్లించారు. ఎండోమెంట్ అధికారులు దగ్గరుండి క్యూలైన్లలో భక్తులను దర్శనానికి పంపిస్తున్నారు.



సమ్మక్కతల్లిని దర్శించుకుంటున్న భక్తులు



సారలమ్మ గద్దె వద్ద శివసత్తుల పూనకం

మేడారానికి 'వెలుగుల' హారం



విద్యుద్దీపాలను బిగిస్తున్న సిబ్బంది

మేడారం, జనవరి 01 : మేడారంలోని వనదేవతల ప్రాంగణం విద్యుత్ కాంతులతో జిగేల్‌జిగేల్‌మంటోంది. మహాజాతరను పురస్కరించుకుని సోమవారం గద్దెల ప్రాంగణం చుట్టూ 9 ఎంపికచేసిన ప్రదేశాలలో దేవాదాయశాఖ ఆధ్వర్యంలో 108 ఎల్ఈడీ విద్యుత్‌లైట్లను బిగించారు. మేడారం పరిసరాలు, పోలీస్ క్యాంప్, హెలీప్యాడ్, క్యూలైన్లు, తదితర ప్రాంతాల్లో మరిన్ని విద్యుద్దీపాలను ఏర్పాటు చేశారు.

'సహకార' ఎన్నికలు ఇప్పట్లో లేనట్టే!



- జనవరి 31తో ముగియనున్న గడువు
- ప్రత్యేకాధికారులను నియమించే అవకాశం
- సమగ్ర సహకార చట్టం రూపకల్పనకు సర్కారు కసరత్తు
- కొత్త జిల్లాల పరిధి ప్రకారం పీఏసీఎస్‌ల ఏర్పాటుకు యోచన
- సంఘాల పునః వ్యవస్థీకరణ తర్వాతే ఎన్నికలు
- కొత్త జిల్లాల్లో డీసీసీబీలు ఏర్పాటయ్యేనా?

హన్మకొండ, ఆంధ్రజ్యోతి

వ్యవసాయ సహకార సంఘాలకు ఇప్పట్లో ఎన్నికలు జరిగే దాఖలాలు కనిపించడం లేదు. ఈనెల 31తో ప్రస్తుత పీఏసీఎస్‌లు, డీసీసీబీ, ఓడీసీఎంఎస్‌ల కాలపరిమితి ముగియనుంది. ఇప్పటిదాకా సేవలు అందించిన సంఘాలన్నీ ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో 2013లో ఎన్నికైనవే.. తెలంగాణ ఏర్పడిన దరిమిలా టీఎస్ కాబ్ ఆవిర్భవించింది. దీని షెడ్యూల్ ప్రకారం ఎన్నికల ప్రక్రియ గతేడాది జూన్‌లోనే ప్రారంభం కావాల్సి ఉంది. కాగా, రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) అనుమతిపొంది సహకార సంఘాలను పునర్ వ్యవస్థీకరించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. ఈ ప్రక్రియ పూర్తికావాలంటే మరో 6 నెలలు పట్టొచ్చని సమాచారం.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో...
91 - పీఏసీఎస్‌లు
1 - డీసీసీబీ
1 - ఓడీసీఎంఎస్

అన్నదాతలకు ఆర్థికంగా బాసటగా నిలుస్తుంటాయి రైతు సహకార సంఘాలు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు(పీఏసీఎస్), జిల్లాకేంద్ర సహకార బ్యా ంకు(డీసీసీబీ), ఓరుగల్లు జిల్లా సహకార మార్కెటింగ్ సంస్థ(ఓడీసీఎంఎస్)లు వాటివాటి పరిధుల్లో అందిస్తున్న సేవలు సుపరిచితమే. కొత్త రాష్ట్రంగా ఆవిర్భవించిన తెలంగాణలో వీటిని బలోపేతం చేయాల్సిన అవసరముందని సీఎం కేసీఆర్ భావిస్తున్నారు. రైతుల ప్రయోజనాలను పరిరక్షించేలా.. డిపాజిటర్లకు భరోసా కల్పించేలా నిబంధనలను మరింత పటిష్టం చేయాలని యోచిస్తున్నారాయన. వచ్చే శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో సమగ్ర సహకార చట్టాన్ని ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రక్రియ జరగాలంటే, అంతకంటే ముందుగా సహకార సంఘాల పునఃవ్యవస్థీకరణకు కసరత్తు జరగాలి. ఇది జరగాలంటే ఆర్‌బీఐ అనుమతిపొంది ప్రస్తుతమున్న సహకార సంఘాలను రద్దు చేయాలి. దీనికి మరింత సమయం పట్టొచ్చు. ఈనేపథ్యంలో సహకార సంఘాలకు నిర్ణీత గడువులోగా ఎన్నికలు నిర్వహించడం ఇప్పట్లో సాధ్యం కాకపోవచ్చనే అంచనాలు వెలువడుతున్నాయి.



ఇప్పటికిప్పుడు ఏం చేయబోతున్నారంటే..

వ్యవసాయ సహకార సంఘాల నూతన చట్టం ఆమోదం పొందే వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకాధికారులను నియమించే అవకాశం ఉంది. కొత్త జిల్లాల పరిధి ప్రకారం సంఘాల ఆస్తులు, అప్పులను పునఃవ్యవస్థీకరించే దిశగా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు సమాచారం. ఇందుకు సంబంధించిన నివేదికలు అందగానే సహకార సంఘాల ఎన్నికల ప్రక్రియకు శ్రీకారం చుట్టనున్నారు.

నాడు 254.. నేడు 91..

1980 సంవత్సరం నాటికి ఉమ్మడి వరంగల్ పరిధిలో 254 దాకా పీఏసీఎస్‌లు ఉండేవి. 1987లో అప్పటి ముఖ్యమంత్రి దివంగత ఎన్టీ రామారావు సింగిల్ విండో వ్యవస్థను ప్రవేశపెట్టారు. ఇందులోభాగంగా అప్పటిదాకా ఉన్న భూతనఖా బ్యాంకు(ఎల్ఎండీ)లను డీసీసీబీలో విలీనం చేశారు. తదనంతరం వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పీఏసీఎస్‌ల సంఖ్యను 164కు కుదించారు. వైద్యనాథన్ కమిటీ సూచనల అమలులో భాగంగా బలహీనంగా ఉన్న పీఏసీఎస్‌లను బాగా పనిచేస్తున్న వాటిలో విలీనం చేశారు. దీంతో వాటి సంఖ్య ప్రస్తుతమున్న 91కి చేరింది.

జిల్లాల పునర్విభజనతో.. చెల్లాచెదురు

జిల్లాల పునర్విభజన ఫలితంగా పీఏసీఎస్‌ల పరిధి చెల్లాచెదురైంది. కొన్ని సంఘాలు రెండు జిల్లాల పరిధిలోకి వెళ్లాయి. కరీంనగర్ జిల్లాలోని కొన్ని పీఏసీఎస్‌లు... వరంగల్, జనగామల్లోని సంఘాలు.. సిద్దిపేట, మహబూబాబాద్ జిల్లాలలోనివి వరంగల్ అర్బన్ జిల్లా పరిధిలోకి చేరాయి. కొత్త జిల్లాల ఏర్పాటుక్రమంలో ఏర్పడిన కొన్ని కొత్త మండలాల్లో పీఏసీఎస్‌లే లేకపోవడం గమనార్హం. ప్రస్తుతం 5 కొత్త జిల్లాలకు కలిపి ఒకే ఒక్క జిల్లా కేంద్ర సహకార బ్యాంకు(డీసీసీబీ), ఓడీసీఎంఎస్ ఉన్నాయి. ఈ రెండింటినీ జిల్లాకు ఒకటి చొప్పున అయిదు జిల్లాలకు విభజించడం అంత సులువుగా సాధ్యమయ్యే అంశమేం కాదు. ఆర్‌బీఐ నిబంధనలకు అనుగుణంగా చర్యలు చేపడితేనే కొత్త వ్యవసాయ సహకార సంఘాల ఏర్పాటుకు మార్గం సుగమమం కానుంది.

డీసీసీబీల పునర్విభజనా ? కొనసాగింపా? ఎత్తివేతా?

ఆర్‌బీఐ నిబంధనల ప్రకారం సహకార సంఘాలకు నిర్ణీత డిపాజిట్లు, వర్కింగ్ క్యాపిటల్ ఉండాలి. కొత్తగా ఏర్పాటయ్యే వీటికి అవి ఉండవు కనుక బ్యాంకింగ్ లైసెన్సు రాదు. దీంతో ప్రభుత్వం పునరాలోచనలో పడింది. డీసీసీబీలను పునర్విభజించాలా? అలాగే కొనసాగించాలా? మొత్తానికే ఎత్తేయాలా? అనే దిశగా మేధోమధనం జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పుడిస్తున్నట్లు రైతులకు రుణాలను డీసీసీబీ నుంచి పీఏసీఎస్‌ల ద్వారా కాకుండా టీఎస్ క్యాబ్ నుంచి ఇవ్వాలన్న ప్రతిపాదన కూడా ఉంది. ఇదే జరిగితే డీసీసీబీలు ప్రాంతీయ కార్యాలయాలుగా మారి, పీఏసీఎస్‌లను పర్యవేక్షించే సంస్థల పాత్రను పోషిస్తాయి. ఇందువల్ల రైతులకు లబ్ధి చేకూరనుంది. డీసీసీబీ ప్రస్తుతం రుణాలపై వేస్తున్న ఒక శాతం వడ్డీ తగ్గుతుంది. ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపై పీఏసీఎస్‌లు, డీసీసీబీల భవితవ్యం ఆధారపడి ఉంది.

ఆంధ్రజ్యోతి



గోల్డ్ అండ్ కార్ రేస్

పాఠకులకు 15వ వార్షికోత్సవ పురస్కారం

తెలుగునాట రెండు రాష్ట్రాలలోని ఆంధ్రజ్యోతి పాఠకులకు, సరికొత్త పాఠకులకు

కోటి రూపాయల బహుమతులు

మా అక్షరం మీ ఆయుధం అంటూ 2002 అక్టోబరు 15న పునఃప్రారంభమై ప్రజల ముందుకు వచ్చింది మీ ఆంధ్రజ్యోతి, జనాదరణే తన ఊపిరిగా 15 ఏళ్ళు పూర్తి చేసుకుని మరో మైలురాయిని అధిగమిస్తోంది మీ ఆంధ్రజ్యోతి. దమ్మున్న వార్తలు... సప్త వర్ణాల పేజీలు...తెలుగునాట రెండు రాష్ట్రాలలో 19 యూనిట్లు.. చెన్నయ్, బెంగళూరులతో కలిపి 21 యూనిట్లు.. నానాటికీ పెరుగుతున్న పాఠకుల సంఖ్య.. ఇవన్నీ మీ ఆదరణతోనే సాధ్యమయ్యాయి. ఇన్నీ ఇచ్చిన పాఠకులకు ఎన్నో కానుకలు అందించేందుకు 15వ వార్షికోత్సవ శుభవేళ ఆంధ్రజ్యోతి మీ ముంగిటికి వస్తోంది. కోటి రూపాయల విలువైన బంగారం, కార్లు మరియు గృహోపకరణాలను బహుమతులుగా అందిస్తోంది. మరెందుకు ఆలస్యం? అందుకోండి.

కన్సొలేషన్ బహుమతులు
రూ. 2000 విలువగల గృహోపకరణాలు
హైదరాబాదు 300, విజయవాడ 150, గుంటూరు 150, బెంగళూరు 50, చెన్నై 50, మిగతా 16 యూనిట్లకు 100 చొప్పున, మొత్తం కన్సొలేషన్ బహుమతులు (2300 మందికి)

ఆంధ్ర, తెలంగాణ రెండు రాష్ట్రాలకు రెండు బంపర్ బహుమతులు:

మారుతి స్విఫ్ట్ ఎల్.ఎక్స్.ఐ (ఓ) రెండు కార్లు

ప్రతి యూనిట్‌కి:

మొదటి బహుమతి:	20 గ్రాముల బంగారం (ఒకరికి)
రెండవ బహుమతి:	10 గ్రాముల బంగారం (ఒకరికి)
మూడవ బహుమతి:	5 గ్రాముల బంగారం (6 గురికి)
	(మొత్తం 1140 గ్రాముల బంగారం)

ఈ బహుమతులు అందుకోవాలంటే...

- 1 డిసెంబర్ 2017 నుండి 28 ఫిబ్రవరి 2018 వరకు మీరు ఆంధ్రజ్యోతి పాఠకులై ఉండాలి.
- డిసెంబర్ నుంచి ఫిబ్రవరి వరకు ఈ మూడు నెలల కాలంలో ఆంధ్రజ్యోతి నెలకు 3 కూపన్లు చొప్పున ప్రచురిస్తూ వస్తుంది.
- మీరు చేయాల్సిందల్లా ప్రచురించిన ఆ కూపన్లలో మీ పేరు, అడ్రస్ రాసి, మాకు పోస్ట్ చేయటమే!
- జిల్లా టాబ్లాయిడ్స్‌లో నెలకు మూడు సార్లు ఆంధ్రజ్యోతి ఎంపిక చేసిన రోజుల్లో కూపన్లు ప్రచురిస్తుంది. కూపన్లు ఏ రోజు ప్రచురించేదీ ముందుగా వెల్లడించటం జరుగదు. నెలలో ప్రచురించే 3 కూపన్లనూ ఒక సెట్‌గా పరిగణిస్తాం.
- మూడు నెలల్లోనూ ప్రచురించిన మొత్తం 9 కూపన్లూ అంటే 3 సెట్లూ పంపి, మూడు అవకాశాలను చేజిక్కించుకోండి. ఈ 3 సెట్లూ 10 మార్చి 2018 నాటికి స్థానిక ఆంధ్రజ్యోతి కార్యాలయానికి పోస్టుద్వారా గాని, నేరుగా గాని అందజేయవచ్చు.



తెలుగునాట రెండు రాష్ట్రాల యూనిట్లలో 2454 మంది విజేతలలో మీరూ ఒకరు ఎందుకు కాకూడదు?

మీ అదృష్టాన్ని పరీక్షించుకోండి.

ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్
సర్వే నెం. 1054, మడికొండ, హన్మకొండ, వరంగల్ - 506142,
సెల్ : 9985411664, 9985466697

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

జనాభా సిద్ధాంతాలు - భారతదేశ జనాభా



సందీప్ కంభంపాటి
డైరెక్టర్,
డైమెన్షన్స్ కోచింగ్ సెంటర్, గుంటూరు.

జనాభాకు సంబంధించిన సిద్ధాంతాలపై చర్చ అతి పురాతనమైనది. ప్రాచీన తత్వవేత్తలైన కన్‌ఫ్యూషియస్, కౌటిల్యుడు, ప్లేటో, నవీన ఆర్థికవేత్తలైన ఆడమ్ స్మిత్, డేవిడ్ రికార్డో కూడా తమ రచనల్లో జనాభా గురించి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ప్రస్తావించారు. కౌటిల్యుడు తన అర్థశాస్త్రంలో 'అధిక జనాభా రాజకీయ, ఆర్థిక, సైనిక శక్తికి నాంది' అని పేర్కొన్నారు. కన్‌ఫ్యూషియస్ మాత్రం జనాభా, పర్యావరణానికి మధ్య సమతౌల్యం ఉండాలని సూచించారు. అతడే మొట్టమొదటిసారి Optimum Population ప్రస్తావన తెచ్చారు. ప్లేటో కూడా జనాభా పెరుగుదలపై నియంత్రణ ఉండాలని తెలిపారు. జనాభా సిద్ధాంతానికి ఒక పరిపూర్ణత తెచ్చింది మాత్రం థామస్ రాబర్ట్ మాల్థస్. ఆయన 1798లో Principle of Population అనే వ్యాసంలో జనాభా ప్రతి 25 సంవత్సరాలకు ఒకసారి రెట్టింపు అవుతుందని, తద్వారా ఆహార భద్రత విషయంలో సమస్యలు తలెత్తుతాయని పేర్కొన్నారు. మాల్థస్ ప్రకారం జనాభా గుణశ్రేణిలో పెరుగుతుంటే, ఆహార సరఫరా మాత్రం అంకశ్రేణిలో పెరుగుతుందని తద్వారా తీవ్రమైన కరువుకాటకాలు సంభవించడం ద్వారా జనాభా తగ్గి తిరిగి జనాభాకి, పర్యావరణానికి మధ్య సమతౌల్యం ఏర్పడుతుంది. ఆయన తన వ్యాసంలో జనాభా నియంత్రణకు బ్రహ్మచర్యం, ఆలస్యంగా వివాహం చేసుకోవడం వంటి పద్ధతులను సూచించాడు. తరవాతికాలంలో ఆర్థికవేత్తలు మాల్థస్ సిద్ధాంతాలను తీవ్రంగా వ్యతిరేకించారు. వారిలో కార్ల్‌మార్క్స్ ఒకరు. మార్క్స్ ప్రకారం ఆర్థిక సమ పంపిణీ జరగకపోవడం వల్ల కరువుకాటకాలు ఉద్భవిస్తాయని, అధిక జనాభా వల్ల కాదని పేర్కొన్నారు. అయితే జె.ఎస్.మిల్, కీన్స్‌లు మాత్రం మాల్థస్‌ను సమర్థించారు.

Demographic Transition Theory

ఈ పదాన్ని మొదటిసారిగా వారిన్ థామ్సన్, ఫ్రాంక్ నోట్‌స్టిన్ ప్రయోగించారు. ఈ సిద్ధాంతం ప్రకారం ఒక దేశంలో జనాభా మొదటి దశలో జనన, మరణ రేటు అధికంగా ఉండి జనాభా పెరుగుదల శాతం తక్కువగా ఉంటుంది. రెండో దశలో జననరేటు పెరుగుతున్నప్పటికీ వైద్య రంగంలో వస్తున్న మార్పుల వల్ల మరణాల రేటు తగ్గుతుంది. దీంతో జనాభా విస్ఫోటనం జరుగుతుంది. మూడో దశలో అక్షరాస్యులైన జనాభా పెరుగుదల వల్ల

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఇండియన్ ఎకానమి



జనన రేటు కూడా తగ్గుతుంది. దీంతో జనాభా వృద్ధిరేటు ఒక సమతౌల్యం పొందుతుంది.

భారతదేశ జనాభా

జనాభపరంగా భారతదేశం ప్రపంచంలో రెండో స్థానంలో ఉంది 2016-17 అంచనాల ప్రకారం భారతదేశ జనాభా సుమారు 132 కోట్లు. 2016 అంచనాల ప్రకారం భారతదేశంలో జననరేటు 19.3 కాగా, మరణరేటు 7.3, 2009 అంచనాల ప్రకారం ఆయుర్దాయం 68.89 సంవత్సరాలు, ఇందులో పురుషుల ఆయుర్దాయం సగటున 67.46 సంవత్సరాలు, మహిళల్లో 72.61 సంవత్సరాలు. 2016 అంచనాల ప్రకారం శిశు మరణరేటు ప్రతి వెయ్యి జననాల్లో 41 మరణాలుగా నమోదయ్యాయి. 2009 అంచనాల ప్రకారం 63.6% జనాభా 15-64 సంవత్సరాల మధ్య వయసున్నవారు. 1998లో భారత జనాభా 100 కోట్లకు చేరుకుంది. కొన్ని అంచనాల ప్రకారం 2022 నాటికి భారత్ జనాభాలో చైనాను మించవచ్చు. 2050 నాటికి భారతదేశ జనాభా 170 కోట్లకు చేరవచ్చు. 2020 నాటికి సగటు భారతీయుడి వయసు 29 సంవత్సరాలని అంచనా. అదే చైనాలో 37, జపాన్‌లో 48 సంవత్సరాలు.

భారతదేశ జన గణన

1871 నుంచి ప్రారంభించి 2011 మధ్య 15 సార్లు భారతదేశంలో జన గణన నిర్వహించారు. దీన్ని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో Registrar General and Census Commissioner నిర్వహిస్తుంది. ఇందుకోసం Census of India చట్టం చేశారు. 1921 సంవత్సరాన్ని భారతదేశ జనాభా లెక్కల్లో 'The year of great divide' అంటారు. ఆ సంవత్సరంలోనే మొదటిగా మరణాల రేటు తగ్గి జనాభా పెరుగుదల రేటు విస్ఫోటన స్థాయికి చేరుకుంది. 1961-81 మధ్య భారతదేశ జనాభా వృద్ధి రేటు అత్యధికంగా సంవత్సరానికి 2.2%గా నమోదయింది. 2011 జన గణనలో మొదటిసారి బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టారు. ఈ జన గణనకు సుమారుగా రూ.2200 కోట్లు ఖర్చు అయింది. 1931 తరవాత మొదటిసారి 2011 జనగణనలో కుల ప్రస్తావన చోటు చేసుకుంది. 2011 గణనలో మొదటిసారి హిజ్రాలను కూడా గణించారు. భారత్‌లో 68.84% ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో, మిగిలినవారు పట్టణాల్లో నివసిస్తున్నారు. మతపరమైన గణాంకాన్ని పరిశీలిస్తే హిందువులు 79.80%, ముస్లింలు 14.23%, క్రైస్తవులు 2.30% ఉన్నారు. 2011లోనే మొదటిసారి ఏ మతం కాదు అనే ఒకకొత్త అంశాన్ని చేర్చారు.

- భారతదేశ అక్షరాస్యత - 74.04%
- పురుషుల అక్షరాస్యత శాతం - 82.14%
- మహిళల అక్షరాస్యత శాతం - 65.46%
- అక్షరాస్యతలో మొదటి స్థానంలో నిలిచిన రాష్ట్రం - కేరళ
- అక్షరాస్యతలో చివరి స్థానంలో నిలిచిన రాష్ట్రం - బీహార్
- అత్యధిక జనాభా కలిగిన రాష్ట్రం - ఉత్తరప్రదేశ్
- అత్యల్ప జనాభా కలిగిన రాష్ట్రం - సిక్కిం
- భారతదేశ జనసాంద్రత ప్రతి చదరపు కిలోమీటర్‌కు - 382 మంది.
- జనసాంద్రతలో మొదటి స్థానంలో నిలిచిన రాష్ట్రం - బీహార్(చదరపు కిలోమీటర్‌కు 1102 మంది)
- జనసాంద్రతలో చివరి స్థానంలో నిలిచిన రాష్ట్రం - అరుణాచల్ ప్రదేశ్ (చదరపు కి.మీటర్‌కు 17 మంది)
- లింగ నిష్పత్తి - ప్రతి 1000 మంది పురుషులకు 943 మంది స్త్రీలు
- లింగ నిష్పత్తిలో మొదటి స్థానంలో నిలిచిన రాష్ట్రం - కేరళ(ప్రతి 1000 మంది పురుషులకు 1084 మంది స్త్రీలు), చివరి స్థానంలో నిలిచిన రాష్ట్రం - హర్యాన(ప్రతి 1000 మంది పురుషులకు 879 మంది స్త్రీలు)

స్వాతంత్ర్యానంతరం విద్యా కమిషన్లు

టిఆర్‌టి - 2017

పర్స్‌పెక్టివ్స్ ఇన్ ఎడ్యుకేషన్

ఈశ్వరీభాయి పటేల్ కమిటీ

1977లో జనతా ప్రభుత్వం గుజరాత్ విశ్వవిద్యాలయ వైస్ చాన్స్‌లర్ అయిన ఈశ్వర్‌భాయ్ పటేల్ కమిటీని నియమించింది. ఈ కమిటీ అధ్యక్షతన సెకండరీ స్థాయి విద్యాకోర్సులు, సిలబస్, పాఠ్యపుస్తకాలు సమీక్షించారు.

కమిటీ ముఖ్య సిఫారసులు

- విద్యను నియత, అనియత విధానాల ద్వారా అందించాలి
- విద్యార్థుల వ్యక్తిగత అవసరాలు తీరే విధంగా పాఠ్యప్రణాళికను రూపొందించాలి.
- పాఠ్యప్రణాళిక స్థానిక పరిస్థితుల ప్రకారం తయారు చేయాలి
- మౌళిక పాఠ్యప్రణాళిక కనిష్ఠంగా ఉండాలి
- పని విద్యకు ముఖ్యస్థానం ఉండేలా కొఠారి కమిషన్ సహితం ఆమోదించిన గాంధీజీ రూపొందించిన విద్యా సూత్రాలకు విద్యా విధానంలో ముఖ్య స్థానం కల్పించాలి.
- పిల్లలకు తరగతి గది ఒక్కటే అభ్యసనాధారం కాకూడదు. విద్యా కార్యక్రమాలను పిల్లలు అనేక మార్గాల ద్వారా విషయాలను నేర్చుకునేలా రూపొందించాలి
- సమాజోపయోగ ఉత్పాదక కార్యక్రమాన్ని అమలు చేయాలి
- మాధ్యమిక దశలో SUPW కార్యక్రమాన్ని పటిష్ఠంగా అమలు చేయడానికి ఎన్‌సిఇఆర్‌టి ఫ్రేమ్ వర్క్ సిఫారసు చేసినట్లు వారానికి 3 గంటలు కాకుండా 6 గంటలు కేటాయించాలి.
- విద్యా స్వరూపం ఇలా ఉండాలి
  1) ప్రాథమిక తరగతులు 1 నుంచి 4/5 వరకు
  2) ప్రాథమికోన్నత తరగతులు 4/5 నుంచి 7/8 వరకు
  3) మాధ్యమిక తరగతులు 8/9 నుంచి 10 వరకు
- 1 నుంచి 4/5 తరగతి వరకు టైంటేబుల్ ధృడంగా ఉండనక్కరలేదు
- ఉపాధ్యాయులకు మార్గదర్శక పుస్తకాలను, బోధనోపకరణాలను ఇవ్వాలి
- 1 నుంచి 4/5 తరగతి వరకు హోం వర్క్‌ను నిషేధించాలి.
- విద్యార్థుల్లో స్వీయ అధ్యయన అలవాటును అభివృద్ధి చేయాలి
- స్థానిక అవసరాలకనుగుణంగా పాఠశాల సమయాలను నిర్ణయించాలి
- ఉపాధ్యాయుల లభ్యత, పిల్లల అవసరాలను, ప్రయోగశాల సౌకర్యాలు, ఇతర పరికరాల లభ్యతను బట్టి లెక్కలు, సైన్స్ కోర్సులను రూపొందించాలి
- అలా కానప్పుడు ఈ సబ్జెక్టులకు ప్రత్యామ్నాయ కోర్సులను రూపొందించాలి.
- అనేక సబ్జెక్టులు కలిసి ఉండటం వల్ల 'సోషల్ స్టడీస్' అధ్యయనం భారంగా తయారైంది. అందుకని దీన్ని చరిత్ర, పౌర శాస్త్రం, భౌగోళిక శాస్త్రం, సబ్జెక్టు అంశాలతోనే తయారు చేయాలి. వాణిజ్యశాస్త్రం మనోవిజ్ఞాన శాస్త్రం సబ్జెక్టు అంశాలను ఇందులో చేర్చకూడదు.
- బోధన పరికరాలను తయారు చేయడంపై ఎన్‌సిఇఆర్‌టి దృష్టి సారించాలి. రాష్ట్ర ప్రభుత్వాలకు పరీక్ష బోర్డులకు, పాఠశాలలకు, ఇతర విద్యాసంస్థలకు ఈ పరికరాలను స్వీకరించి వాటిని తమ అవసరాలకు అనుగుణంగా మార్పు చేసుకునే స్వేచ్ఛను ఇవ్వాలి.
- బడిమానివేసిన పిల్లలు మళ్లీ బడిలో చేరేందుకు ఉపయోగపడే బహుళ ప్రవేశ విధానాన్ని అమలు చేయాలి.
- ప్రాంతాల వారీ అవసరాలు గుర్తించి అదనంగా ఉపాధ్యాయులను నియమించాలి.

మాల్కం ఆదిశేషయ్య కమిటీ

ఈ కమిటీని 1977లో నియమించారు. అధ్యక్షుడిగా మాల్కం ఆదిశేషయ్య వ్యవహరించారు. 1978లో నివేదికను సమర్పించారు. దాని పేరు లెర్నింగ్-టు-డు.

కమిటీ ముఖ్య సిఫారసులు

ఉన్నత మాధ్యమిక విద్యా స్థాయి(+2స్టేజి)లో రెండు విధాల విద్యా ప్రణాళికలుండాలి. అవి..

1. సాధారణ విద్యా ప్రణాళిక(General education spetrum)
2. ఔద్యోగిక విద్యా ప్రణాళిక(Vocationalised spetrum)

సాధారణ విద్యా ప్రణాళికలో 15 శాతం సమయాన్ని ఒక భాషాధ్యయనానికి, 15 శాతం సమయాన్ని ప్రతి ఒక్కరు తప్పని సరిగా పాల్గొనే SUPW(Socially Useful Productive Work) ప్రణాళికలో కార్యక్రమానికి కేటాయించాలి.

- 70 శాతం సమయాన్ని సాధారణ విద్యా ప్రణాళికలో ఎలక్టివ్స్‌కు కేటాయించాలి. మొత్తం 16 ఎలక్టివ్స్ ఉంటాయి.
- ఔద్యోగిక లేదా వృత్తి విద్యా ప్రణాళికలో కోర్సు నిర్వహణ ఈ కింది విధంగా ఉంటుంది.

1. ఒక భాషను/అధ్యయనం చేసేలా 15 శాతం సమయాన్ని భాషాధ్యాయనానికి కేటాయించాలి.
2. 15 శాతం సమయాన్ని ప్రతి విద్యార్థి జనరల్ ఫౌండేషన్ కోర్సుకు వెచ్చించాలి
3. 70 శాతం సమయాన్ని వొకేషనల్ ఎలక్టివ్స్‌కు కేటాయించాలి. వొకేషనల్ ఎలక్టివ్స్‌లో రెండు రకాల కోర్సులుంటాయి. అవి
   1) వ్యవసాయ సంబంధిత వొకేషనల్ ఎలక్టివ్స్
   2) వ్యవసాయేతర సంబంధిత వొకేషనల్ ఎలక్టివ్స్

- ఉన్నత మాధ్యమిక పాఠశాల అధికారులు అప్పుడప్పుడు ఈ కార్యక్రమాలను సమీక్షిస్తుండాలి.
- ఈ దశలో విద్యానిర్వహణను సాధారణ విద్యా ప్రణాళికగా, ఔద్యోగిక విద్యా ప్రణాళికగా విభజించడం అనేది ధృడంగా ఉండకూడదు.
- ఎలక్టివ్స్‌ను అందించే స్కూళ్లు మూడు రకాలు...

1. సాధారణ విద్యా ప్రణాళికను అమలు చేసే స్కూళ్లు
2. ఔద్యోగిక విద్యా ప్రణాళికను అమలు చేసే స్కూళ్లు
3. రెండు ప్రణాళికలను అమలు చేసే స్కూళ్లు

- వృత్తి విద్యా కోర్సులను నిర్ణయించి వాటిని నిర్వహించే పాఠశాలలను గుర్తించడానికి వొకేషన్ సర్వేలను చేపట్టాలి.
- మంచి సౌకర్యాలు ఉన్న ప్రస్తుత వృత్తి/సాంకేతిక పాఠశాలలో డబుల్ షిఫ్టలను నిర్వహించడం ద్వారా, డిమాండ్‌ను బట్టి ఐటిఐ, పాలిటెక్నిక్‌లలో అదనపు కోర్సులను నిర్వహించడం ద్వారా ఉన్న సౌకర్యాలనే ఉపయోగించి వృత్తి విద్యను అమలు చేయవచ్చు.
- గ్రామీణ ప్రాంతాల్లో వృత్తి విద్యావకాశాలు దాదాపు లేకపోవడం వల్ల కొత్త స్కూళ్లను నిర్మించి అవసరమైన సౌకర్యాలను కల్పించాలి.
- 3,4 స్కూళ్లకు కలిపి ఒక కౌన్సెలింగ్, ప్లేస్‌మెంట్ అధికారిని నియమించాలి
- +2 స్థాయిలో వృత్తివిద్య అమలుకు విశ్వవిద్యాలయాలు వృత్తి పూర్వక, వృత్యంతర ఉపాధ్యాయ విద్యా కార్యక్రమాన్ని నిర్వహించాలి.
- పాఠ్య ప్రణాళికను, పాఠ్యపుస్తకాలను నిపుణులైన విద్యావంతులు రూపొందించాలి
- ఔద్యోగిక ఉన్నత మాధ్యమిక విద్యాస్థాయిని పూర్తిచేసిన వారికి అప్రెంటిస్‌షిప్ కార్యక్రమాన్ని నిర్వహించాలి. ప్రభుత్వం ఉద్యోగవకాశాల్లో వీరికి ప్రాధాన్యం ఇవ్వాలి.
- ఈ స్థాయిలో వృత్తి విద్యా కార్యక్రమాల సమన్వయానికి, సహకారానికి, మూల్యాంకనానికి జాతీయ స్థాయిలో జాతీయవృత్తి విద్యా కౌన్సెల్‌ను, రాష్ట్ర స్థాయిలో వృత్తి విద్యా కౌన్సెల్‌ను ఏర్పాటు చేయాలి.



తీగల జాన్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

Jitu Rai is associated with which sports?

General Awareness

1. The 105th Indian Science Congress (18-22 March 2018) will be held in…
1) Jammu 2) Mumbai 3) Mysore
4) Tirupati 5) Imphal

2. The 78th session of Indian History Congress (28-30 December 2017) was held in…
1) S.V.University, Tirupati
2) Osmania University, Hyderabad
3) Jadavpur University, Kolkata
4) Anna University, Chennai
5) None of the above

3. Who has won the World Rapid Chess Championship-2017 by defeating Russia's Vladimir Fedoseev in Riyadh, Saudi Arabia on December 28, 2017?
1) Magnus Carlsen
2) Vladimir Kramnik
3) Fabiano Caruana
4) Viswanathan Anand
5) None of the above

4. Who is the new President of Liberia?
1) Ellen Johnson Sirleaf
2) George Weah
3) Emmerson Mnangagwa
4) Muhammadu Buhari
5) Jacob Zuma

5. Who is the Deputy Chief Minister of Gujarat?
1) Manish Sisodia
2) Nirmal Kumar Singh
3) Sushil Kumar Modi
4) Keshav Prasad Maurya
5) Nitinbhai Patel

6. Name the founder and executive chairman of the world Economic Forum (WEF)?
1) Antonio Guterres
2) Jim Yong Kim
3) Christine Lagarde
4) Roberto Azevedo
5) Klaus Schwab

7. Which of the following state got the maximum compensation to make up for revenue loss on account of Goods and Service Tax (GST) implementation?
1) Andhra Pradesh 2) Telangana
3) Karnataka 4) Tamil Nadu 5) Kerala

8. Real Madrid player Cristiano Ronaldo has bagged the Globe Soccer's Best Player for the second year in a row. He hails from which country?
1) Switzerland 2) Argentina 3) Brazil
4) Portugal 5) Germany

9. Who has been named PETA's Person of the Year by animal rights organization People for Ethical Treatment of Animals?
1) Priyanka Chopra
2) Deepika Padukone
3) Anushka Sharma
4) Parineeti Chopra
5) None of the above

10. 25th National Children's Science Congress (27-31 December 2017) was held in…
1) Ahmedabad, Gujarat
2) Mumbai, Maharashtra
3) Jaipur, Rajasthan
4) Bhopal, Madhya Pradesh
5) None of the above

11. Who is the next Secretary General of Amnesty International and will succeed Salil Shetty, who currently serves as Secretary General since 2010?
1) Kumi Naidoo (South Africa)
2) Takehiko Nakao (Japan)
3) Jin Liqun (china)
4) K.V.Kamath (India)
5) None of the above

12. Who is the new President of the Indian Council of Cultural Relations (ICCR)?
1) Vinay Sahasrabuddhe
2) Banwarilal Purohit 3) Vajubhai Vala
4) P. Sathasivam 5) C.Vidyasagar Rao

13. Jitu Rai is associated with which sports?
1) Badminton 2) Hockey 3) Cricket
4) Tennis 5) None of the above

